నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
గురువారం
5-9-2024
పేజీలు 4
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

# యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ



**విశాఖపట్నం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్**

వరదల కారణంగా విజయవాడలో దెబ్బతిన్న విద్యుత్తు వ్యవస్థ పునర్నిర్మాణాన్ని విద్యుత్ సంస్థలు సమష్టి కృషితో త్వరితగతిన పూర్తి చేస్తున్నాయి. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌ల ఆదేశాలకను గుణంగా అస్తవ్యస్తమైన విద్యుత్ వ్యవస్థను త్వరితగతిన సరిదిద్దేందుకు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది రేయింబవళ్ళు శ్రమిస్తున్నారు. కాలనీల్లో చేరిన వరద నీటిని సైతం లెక్కచేయకుండా యుద్ధ ప్రాతిపదికన విద్యుత్తును పునరుద్ధరించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఏపిఈపీడీసీఎల్ నుంచి అధికారులతో పాటు 906 మంది సిబ్బంది 90 బృందాలుగా విద్యుత్ ను పునరుద్దరించెందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. ఏపిఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి క్షేత్రస్థాయిలో నిరంతరంగా పర్యటిస్తూ ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ.. సిబ్బందికి అవసరమైన సూచనలిస్తూ విద్యుత్ పునరుద్దరణ పనులను త్వరతగతిన పూర్తి చేస్తున్నారు. ఉదయం కొల్లిపర సెక్షన్‌లో అధికారులతో సమీక్షించిన సీఎండీ పృథ్వీతేజ్ అనంతరం 11కెవి గాజులలంక ఫీడర్ పరిధిలోని పెసరలంక, ఆవులవారిపాలెం, 33 కెవి భట్టిప్రోలు ఫీడర్, మోపిదేవి సెక్షన్ పరిధిలోని బొబ్బరలంక గ్రామం, 11కెవి అజిత్‌సింగ్ నగర్ ఫీడర్, 11కెవి తమ్మిన దుర్గా నగర్ ఫీడర్, సింగ్ నగర్ సెక్షన్, 11కెవి లోనా ఫీడర్, ఏఎస్ఆర్ నగర్ భారతమాత ఫీడర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్దరణ చర్యల పురోగతిని అధికారుల ద్వారా తెలుసుకొని విద్యుత్ సరఫరాను పునరుద్ద రించేందుకు సిబ్బందికి ఆదేశాలిచ్చారు. స్వల్పకాలంలో విద్యుత్ సరఫరాను పునరుద్దరించిన సిబ్బందిని, అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని వినియోగ దారులు ప్రసంశించారు.



# ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

## నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



**ఆరిలోవ, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్**

టీచర్స్ డే సందర్భంగా ఉపాధ్యాయులకు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా నగరంలోని యూనివర్సిటీల ఆచార్యులు, కాలేజీ లెక్చలర్లకు, ఉపాధ్యాయులకు, అంగన్వాడీ , బాల్యం మొదలైన టీచర్లకు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళలు, బాలికల భద్రత దృష్ట్యా ప్రత్యేక 'ఉమెన్ సేఫ్టీ సెల్'

**జిల్లాలో హోమ్ మినిస్టర్, కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్లు మహిళలుగా ఉండడం ప్రత్యేకత -జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**








**అనకాపల్లి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్**

అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక పాటిల్ ఆధ్వర్యంలో మహిళలు, బాలికలకు భద్రతకు ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన "ఉమెన్ సేఫ్టీ సెల్"ను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చేతులమీదుగా బుధవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సెల్ అనకాపల్లి మహిళా పిఎస్ అనుబంధంగా పనిచేస్తుం దన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులతో మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో హోమ్ మినిస్టర్, కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్లు మహిళలు గా ఉండడం ప్రత్యేకత సంతరించుకుందన్నారు. మహిళా సాధికారత సాధించేందుకు ఇటువంటి మంచి కార్యక్రమంలో భాగస్వామి అయినందుకు సెయింట్ గోబిన్ సంస్థను అభినందించారు. మహిళపై జరిగే గృహహింస, చైల్డ్ మ్యారేజ్ తదితర నేరాలను అరికట్టేందుకు, ప్రజల్లో మార్పు తెచ్చేందుకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జి.ఎం.ఎస్.కె లకు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలపై జరిగే నేరాలకు సంబంధించి ప్రచార పోస్టర్లను జిల్లా ఎస్పీ, సెయింట్ గోబిన్ సంస్థ ప్రతినిధులు గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి లకు అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్కూల్స్, కాలేజ్ లు, మహిళలు పనిచేసే ప్రదేశాల్లో మహిళా చట్టాలైన పోక్సో యాక్ట్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గృహహింస, సైబర్ క్రైమ్స్ తదితర చట్టాలపై ప్రచార వాహనం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. మహిళలకు కౌన్సిలింగ్ నిర్వహించడం, బాధిత మహిళలకు ధైర్యాన్నిచ్చి మార్గదర్శకత్వం అందించడం జరుగుతుందన్నారు. మహిళల భద్రత సమస్యలపై ఇతర శాఖల సమన్వయంతో పనిచేయడం జరుగుతుం దన్నారు. అలాగే జిల్లాలో సున్నితమైన ప్రాంతాల్లో మహిళలు, బాలికలు వేధింపులకు, హింసకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అత్యవసర సమయాల్లో మహిళలకు, విద్యార్థిని లకు హింస, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురయ్యే వారికి మహిళా పోలీసులు బాసటగా నిలిచి తక్షణ సహాయం అందించడం జరుగుతుందన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, తరచూ ఇటువంటి ఘటనలు జరిగే ప్రదేశాలు, వ్యక్తులను గుర్తించి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా పోలీసులకు సంబంధిత నిపుణులతో శిక్షణ ఇచ్చి మహిళలకు భరోసా కల్పించడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలిపారు.

ఇటువంటి మంచి కార్యక్రమానికి సెయింట్ గోబిన్ సంస్థ కంప్యూటర్లు, ప్రింటర్లు తదితర సామాగ్రికి సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా సహకారం అందించి తద్వారా మహిళలు, బాలికల రక్షణకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా సెయింట్ గోబిన్ సంస్థ అచ్యుతాపురం, ప్లాంట్ హెడ్ సర్వన్ కుమార్, ప్లాంట్ హెచ్.ఆర్ మేనేజర్ శివప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, కె.లక్ష్మణమూర్తి, ఎస్.లక్ష్మణమూర్తి, వినోద్ బాబు, ఎస్సైలు రఘువర్మ, యమున, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు విశాఖ నుంచి సహాయం

**జిల్లా నుంచి 71,500 అల్పాహార ప్యాకెట్లు, 68వేల భోజనం ప్యాకెట్లు -లక్ష పాల ప్యాకెట్లు, 80 వేల వాటిర్ బాటిళ్లతో పాటు 48,500 రాత్రి భోజనం పార్శిళ్లు -ట్రక్కుల ద్వారా తరలింపు ప్రక్రియను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



**విశాఖపట్టణం, సెప్టెంబర్ 04 మేజర్‌న్యూస్**

విజయవాడ వరద బాధితులకు విశాఖపట్టణం జిల్లా యంత్రాంగం బాసటగా నిలిచింది. వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం, పులిహోర, పాలు, తాగునీరు, బిస్కెట్లు, రొట్టెలు, కొవ్వొత్తులు సమకూర్చి ప్రత్యేక వాహనాల ద్వారా విజయవాడ తరలించింది. పూర్తి ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పర్యవేక్షించారు. బాధితులకు అండగా నిలవాలని వివిధ సంస్థలకు, ప్రభుత్వ శాఖలకు సూచించగా చాలా మంది సానుకూలంగా స్పందించారు. మూడో తేదీన సింహాచలం దేవస్థానం వారు 10వేల పులిహోర ప్యాకెట్లను సమకూర్చారు. మధ్యాహ్న భోజనానికి లెమన్ రైస్ 10వేల ప్యాకెట్లను, రాత్రి భోజనం కోసం మరొక 9వేల ప్యాకెట్లను అందజేశారు. కనకమహాలక్ష్మి దేవస్థానం నుంచి మధ్యాహ్న భోజనం 8వేల ప్యాకెట్లను పంపించారు. అలాగే గీతం యూనివర్శిటీ నిర్వాహకులు రాత్రి భోజనం కోసం 10వేల పులిహోర ప్యాకెట్లను సిద్ధం చేసి పంపించారు. సాయిరాం పార్లర్ నిర్వాహకులు అల్పాహారం నిమిత్తం 5వేల పొంగల్ ప్యాకెట్లను సమకూర్చగా.. ఎస్.కె.ఎం.ఎల్. సప్లైస్ వారు 21,500 టమోటా బాత్ ప్యాకెట్లను అందజేశారు. అక్షయ పాత్ర నిర్వాహకులు మధ్యాహ్న భోజనం నిమిత్తం 10వేలు, రాత్రి భోజనం నిమిత్తం మరొక 10వేల పులిహోర ప్యాకెట్లను సమకూర్చారు. ఎస్.కె.ఎం.ఎల్. మధ్యాహ్న భోజనం కోసం సాంబార్ రైస్ 20 వేల ప్యాకెట్లు, పెరుగన్నం 20వేల ప్యాకెట్లు, రాత్రి భోజనం నిమిత్తం 19,500 కిచిడీ ప్యాకెట్లను అందజేశారు. నాలుగో తేదీ అవసరాలను దృష్టిలో పెట్టుకొని గీతం నిర్వాహకులు 10వేల పోహ ప్యాకెట్లను, అక్షయ పాత్ర వాళ్లు 10వేల పులిహోర ప్యాకెట్లను, సాయిరాం పార్లర్ వాళ్లు 5వేల ఉప్మా ప్యాకెట్లను, ఎస్.కె.ఎం.ఎల్. సప్లైస్, కృష్ణారెడ్డి క్యాటరింగ్ నిర్వాహకులు చెరొక 5వేల చొప్పున టమోటా బాత్ ప్యాకెట్లను అందజేశారు. ఇదిలా ఉండగా డీఆర్డీఏ పరిధిలో 5వేల ఆహార పొట్లాలు, 1800 తాగునీటి బాటిళ్లు, 3వేల టెట్రా పాల ప్యాకెట్లు, 2000 బిస్కెట్ ప్యాకెట్లు రెండు లారీల సాయంతో విజయవాడ తరలించారు. అలాగే వివిధ సంస్థల సాయంతో నాలుగవ తేదీన జిల్లా నుంచి 20వేల తాగునీటి ప్యాకెట్లు, 80వేల వాటిర్ బాటిళ్లు, ఒక 1.3 లక్షల పాల ప్యాకెట్లు, 13వేల రొట్టెల ప్యాకెట్లు, 10వేల బిస్కెట్ ప్యాకెట్లు, 20వేల కొవ్వొత్తుల ప్యాకెట్లు, 20 వేల అగ్గిపెట్టల ప్యాకెట్లను జిల్లా యంత్రాంగం సమకూర్చి వివిధ ట్రక్కుల ద్వారా విజయవాడ తరలించింది. నాలుగో తేదీ సాయంత్రం కూడా కొన్ని సంస్థలు, అధికార యంత్రాంగం సాయంతో సమకూర్చిన పాలప్యాకెట్లను కూడా పంపించింది. ఈ ప్రక్రియనంతటినీ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ పర్యవేక్షించారు.

# ఎంపీ విజయసాయి రెడ్డికి షాకిచ్చిన హైకోర్టు

## తెల్లవారుజామునే కూల్చివేతలు షురూ



**విశాఖపట్టణం, సెప్టెంబర్ 04 మేజర్‌న్యూస్**

భీమిలి సముద్ర తీరంలో సీఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాల చేపట్టారంటూ ఎంపీ విజయ సాయి రెడ్డి కూతురు నేహారెడ్డి కాంక్రీట్ నిర్మాణాలను జీవీఎంసీ అధికారులు. సర్వే నెం.1516, 1517, 1519, 1523 లను ఆక్రమించి నేహారెడ్డి ప్రహరీ నిర్మాణాన్ని చేపట్టారని అధికారులు గుర్తించారు. దీంతో వారు ఇవాళ ఉదయం జేసీబీ సాయంతో కూల్చివేతలు చేపట్టారు. ఇటీవల జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆ నిర్మాణాలపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఆ పిటిషన్పై విచారణ చేపట్టిన ధర్మాసనం ఎంపీ కూతురిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. సీఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలంటూ జీవీఎంసీ అధికారులకు ఆదేశాలు చేసింది. ఈ క్రమంలోనే కార్పొరేటర్ మూర్తి యాదవ్ మాట్లాడుతూ.. భీమిలి సముద్ర తీర పరిధిలో ఓ కంపెనీ నుంచి సుమారు మూడున్నర ఎకరాలు కొనుగోలు చేసిందని తెలిపారు. అదే స్థలాన్ని విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి కొనుగోలు చేసింద పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించి సముద్రానికి అతి సమీపంలో కాంక్రీట్ నిర్మాణం చేశారని, ఇసుక తిన్నెలను కూడా తొలగించి చదును చేశారని ఆరోపించారు. అందుకే తాను ఈ విషయంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లుగా పేర్కొన్నారు.

# నేడు జిల్లా స్థాయి గురుపూజోత్సవం

**వెంకోజీపాలెం సిఎంఆర్ ఫంక్షన్ హాలు వేదికగా వేడుకలు -ఏజిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

**విశాఖపట్నం, సెప్టెంబర్ 04 మేజర్‌న్యూస్**

డా.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జిల్లా స్థాయి గురుపూజోత్సవం కార్యక్రమాన్ని నేడు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. విద్యా శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5న వెంకోజీపాలెం వద్ద గల సిఎంఆర్ ఫంక్షన్ హాలు వేదికగా వేడుకలు జరుగుతాయని అన్నారు. గురువారం ఉదయం 10.30గం.లకు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు. తదుపరి సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాలంకరణ, అధ్యక్షోపన్యాసం, గౌరవ భారత రాష్ట్రపతి మరియు ప్రధానమంత్రి సందేశాలు, ముఖ్య అతిథి సందేశం ఉంటాయని అన్నారు. అనంతరం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కార ప్రధానంతో కార్యక్రమం ముగుస్తుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొననున్నట్లు కలెక్టర్ వివరించారు.

# రెడ్ క్రాస్ సేవలు వెలకట్టనివి

**వరద బాధితుల సహాయార్థం ఆహార కిట్లను అందజేసిన రెడ్ క్రాస్ -జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్:**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం శాఖ చైర్మన్ పి.జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో రిలీఫ్ మెటీరియల్ రధాన్ని బుధవారం సిద్ధం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిలీఫ్ మెటీరియల్ రధాన్ని మంగళవారం రాత్రి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలు వెలకట్టనివని, సేవలకు ప్రతిరూపం ఇండియన్ రెడ్ క్రాస్ అని అన్నారు. అనంతరం సహాయార్థం అందించే ఆహారపు కిట్ల వివరాలపై ఆరాతీశారు. ప్రతి కిట్లను పరిశీలించి ప్రసంశించారు. అలాగే న్యూ సెంట్రల్ స్కూల్ యాజమాన్యం, విద్యార్థుల ద్వారా అందించిన సేవలను గుర్తిస్తూ జూనియర్ రెడ్ క్రాస్ సేవలను కొనియాడారు. వరద బాధితుల కోసం మనం ఎంత చేసినా తక్కువేనని, ప్రకృతి విలయంతో విజయవాడ పరిసర ప్రాంతాలు అతలాకుతలం మారాయని, శ్రీకాకుళం జిల్లా నుండి సేవలు అందిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్ మోహన్ రావు మాట్లాడుతూ వరద బాధితులకు కనీసం త్రాగటానికి, తినటానికి కూడా ఇబ్బంది పడుతున్నారని, ప్రకృతి తాండవంతో ప్రజలంతా ఆహారం లేక బాధపడుతుండటం వర్ణనాతీతం అన్నారు. ఈ మిగతా 2లో




## మాదక ద్రవ్యాల నిర్మూలనకు

# అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి



**విజయనగరం బ్యూరో, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్**

విజయనగరం జిల్లాను గంజాయిరహిత జిల్లాగా మార్చేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలనిజిల్లా కలెక్టరు డా.బి.ఆర్.అంబేద్కర్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, జిల్లా కలెక్టరు అంబేద్కర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరు సమావేశ మందిరంలో బుధవారం నార్కోటిక్ కో-ఆర్డినేషనుకమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, జిల్లాను గంజాయి రహితంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలు జిల్లాలో ఎక్కడ గంజాయిసాగు లేకుండా చూడాలని, ఎక్కడైనా గంజాయి సాగు ఉన్నట్లయితే వెంటనే సమాచారాన్ని పోలీసుశాఖకు అందించాలన్నారు. జిల్లాలో గంజాయి రవాణా జరగకుండా పోలీసుశాఖ విస్తృతంగా చర్యలు చేపడుతున్నదని, అందుకు రవాణ, అటవీ శాఖలు కూడా తమవంతు సహకారాన్ని అందించాలన్నారు. విద్యాశాఖ, ఉన్నత విద్యాశాఖ, సెట్విజ్ మరియు ఇతర అనుబంధ శాఖలు కళాశాలలు, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో గంజాయి వినియోగం లేకుండా చూడాలని, యాంటీ డ్రగ్ కమిటీలను మిగతా 2లో

# జిల్లాలో క్రూయిజ్ పర్యాటకానికి ప్రాధాన్యత

**పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**విశాఖపట్టణం(భీమిలి), సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్**

పర్యాటక రంగానికి ప్రసిద్ధిగాంచిన విశాఖపట్టణంలో మరిన్ని వసతులు కల్పించాలని, విదేశీ పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా విధానాలు రూపొందించాలని, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్రూయిజ్ టూరిజానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ మెరుగైన వసతులు కల్పించాలని, ప్రత్యేక ప్యాకేజీలు రూపొందించాలని సూచించారు. బుధవారం జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాలను సందర్శించిన ఆయన భవిష్యత్తులో పర్యాటక రంగంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. విదేశాల్లో మాదిరిగా క్రూయిజ్ టూరిజానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మిగతా 2లో



# బీజేపీలో చేరిన హేమ ఎబోడ్స్ అధినేత బొచ్చ సురేష్




విశాఖపట్నం, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్

రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామిగా వెలుగొందుతున్న హేమ ఎబోడ్స్ అధినేత బొచ్చ సురేష్ భారతీయ జనతా పార్టీలో చేరి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. బుధవారం లాసన్స్ బే కాలనీ నగర బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి సమక్షంలో బీజేపీలో చేరారు. నగర బిజెపి కార్యాలయంలో బిజెపి ఏపీ రాష్ట్ర సంస్థగత సభ్యత్వ నమోదు కార్యక్రమ ప్రారంభోత్సవం బుధ వారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి బొచ్చ సురేష్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొచ్చ సురేష్ మీడియాతో మాట్లాడుతూ ఇప్పటివరకు వ్యాపార రంగంలో కొనసాగుతున్న తాను రాజకీయాల్లోకి రావాలన్న సంకల్పంతో జాతీయ పార్టీ బిజెపిలో జాయిన్ అవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ రోజు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి సమక్షంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు విష్ణు కుమార్ రాజు ఆశీస్సులతో బిజెపిలో జాయిన్ అవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. థర్డ్ ఇయర్ బ్యాచిలర్స్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిబిఎ) చదువుతున్న తన కుమారుడు బొచ్చ వేదవ్యాస్ తో పాటు,1500 మంది కార్యకర్తలను ఆయన బీజేపీ సభ్యత్వం చేయించారు. పార్టీలో అందరినీ కలుపుకొని పార్టీ అభ్యున్నతికి కోసం తాను పూర్తిగా కృషి చేస్తానని ఆయన చెప్పారు.

# బాగా చదివే పేద పిల్లలకు ఆర్థిక సహాయం అందజేసిన గరే సదానంద



తగరపువలస, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్

స్థానిక ఒకటవ వార్డు, జివియంసి ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట నందు స్వచ్ఛతా పక్వాడలో భాగంగా ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగిన తల్లి దండ్రుల సమావేశంలో తల్లిదండ్రులతో పాటు స్థానిక నాయకులు కూడా విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ యువత నాయకుడు గరే సదానంద తన సొంత డబ్బులతో పాఠశాలకు స్కాలర్ షిప్ ఏర్పాటు చేశారు. ప్రతి నెల పాఠశాలలో బాగా చదివే పేద విద్యార్థులకు తన వంతుగా 500 రూపాయలు చొప్పున సహాయమందిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు సంబంధించి రెండు వేల డబ్బులను విద్యార్థులకు వారి తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ చేతుల మీదుగా అందించారు. చదువుకునే విద్యార్థులకు తన తరఫున ఎటువంటి సహాయం అవసరమైన తాను చేస్తానని వారికి ఆభయ మిచ్చారు పాఠశాల అభివృద్ధి పథంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని గరే సదానంద తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత మంది దాతలు పాఠశాల అభివృద్ధిలో పాలు పంచుకుంటారని పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ షేక్ షర్మిల తెలియజేశారు. పాఠశాల అభివృద్ధిలో తమ వంతు ఎటువంటి సాయమైన అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్థానిక తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు తెలియజేశారు. దాతల సహాయ సహకారాలతో పాఠశాలను మరింత అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి తమ వంతు కూడా కృషి చేస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు తెలియజేశారు. స్వచ్ఛతా పక్వాడలో భాగంగా ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు, ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక ఇంటింటికి వెళ్లి విద్యార్థుల చదువుపై ఎటువంటి సందేహాలు ఉన్న తమను సంప్రదించమని తెలియజేశారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించమని తల్లిదండ్రులకు తెలియజేశారు. బాగా చదివే విద్యార్థులకు ప్రభుత్వం తగిన ప్రోత్సహకాలు అందిస్తుందని అదేవిధంగా స్థానిక దాతలు కూడా స్కాలర్ షిప్ ఏర్పాటు చేశారని తెలియజేశారు. విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత తల్లిదండ్రులు ఇంటిదగ్గర నేర్పించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా ఆంగ్లంలో సంభాషిస్తే విద్యార్థులకు ఆంగ్ల భాష పై మరింత పట్టు వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహణ కమిటీ వైస్ చైర్మన్ పందిరి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు గరే చంద్రమౌళి,తమ్మిన అశోక్, దొంతల పైడిరాజు, పందిరి నాని బాబు తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం నగరపాలక సంస్థ లోగోను తయారు చేయండి

విజయనగరం టౌన్, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:



విజయనగరం మున్సిపల్ అసోసియేషన్‌గా 1888వ సంవత్సరంలో ఏర్పడి దినదినాభివృద్ధి చెందుతూ 2019 జూలై 2 వ తేదీన విజయనగరం నగరపాలక సంస్థగా ఏర్పాటు అయిన విషయం అందరికీ విదితమే. విజయనగరం నగరపాలక సంస్థగా ఏర్పాటై సుమారు ఐదు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ అధికారిక చిహ్నం ఏదీ లేదు. ఇప్పుడు అధికారిక చిహ్నం ఏర్పాటు చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని. విజయనగరం నగరానికి ప్రాచీనతను, పురాణ ప్రసిద్ధతను, చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించే విధంగా ఒక అధికారిక చిహ్నం (లోగో) ను తయారు చేయవలసిందిగా నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య బుధవారం చిత్రకారులను ఒక ప్రకటనలో కోరారు. చిత్రకారులు తాము రూపొందించిన విజయనగరం నగరపాలక సంస్థ లోగోను 98499 06486 నెంబర్‌కు వాట్సప్ ద్వారా కాని, commvzm@yahoo.com అనే ఈమెయిల్‌లో గాని పంపించవలసిందిగా కోరడమైనదన్నారు. వచ్చిన లోగోలలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రజాభిప్రాయం కోసం వాట్సప్ లో ఓటింగ్ నిర్వహించి మెజార్టీ ప్రజాభిప్రాయం వ్యక్తం చేసిన లోగోను కౌన్సిల్ వారి ముందుంచి, ఎంపిక చేయబడు తుందన్నారు. లోగో విడుదల సందర్భంగా దుశ్శాలువ, జ్ఞాపికతో ఎంపిక కాబడిన లోగో రూపకర్తకు రూ.1,116లను పారితోషకంగా ఇచ్చి సత్కరింపజేయ నిర్ణయించడమైనదన్నారు. కాబట్టి చిత్రకారులందరూ తమ అమూల్యమైన సమయాన్ని విజయనగరం నగరపాలక సంస్థకు వెచ్చించి వారి సృజనాత్మక నైపుణ్యాన్ని జోడించి నగర విశిష్టతను దృష్టిలో ఉంచుకొని సరైన లోగోను రూపొందించి 98499 06486 నెంబర్లకు వాట్సాప్ ద్వారా గాని commvzm@yahoo.com అనే ఈమెయిల్ ద్వారా గాని 30 సెప్టెంబర్ 2024వ తేదీలోగా పంపాలని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కమిషనర్ నల్లనయ్య తెలియజేశారు.

# శ్రీపోలమాంబ ఆలయం వద్ద వినాయకుని పందిరి రాట



ఆరిలోవ, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్

జీవీఎంసీ, 9 వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ గ్రామ దేవత శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి పంచ రాత్రి మహోత్సవాలు జరిపించుటకు బుధవారం వేదమంత్రాలు మధ్య పందిరి రాట వేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రతినిధులు మాట్లాడుతూ వినాయకుని ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిపించాలని తలంపుతో ఉత్సవరాటను వేశామని పేర్కొన్నారు. వినాయక చవితి రోజు భక్తులందరూ విచ్చేసి గణపతిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# ఆరిలోవలో కుక్కలు బాబోయ్ కుక్కలు



ఆరిలోవ, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:

జీవీఎంసీ, 13వ వార్డు దీన దయాల్ పురం, సిద్ధార్థ బీసీ కాలనీ, చినగదిలి, ఆరిలోవ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా కుక్కలే దీన్ దయాల్ పురం గ్రామ చివరలో కుక్కల కేంద్రం ఉంది జీవీఎంసీ సిబ్బంది ఏక్కడ నుంచో కుక్కలు తీసుకువచ్చి కుక్కలకు సంతానం కలగకుండా కుని ఆపరేషన్లు చేసి ఎక్కడి నుంచి తీసుకొచ్చారో అక్కడ వదలకుండా ఈ గ్రామాల చుట్టుపక్కలే రాత్రి వేళల్లో వదిలేస్తున్నారు. కొన్ని కుక్కలకు ఆపరేషన్లు చేసిన కుక్కలకు జబ్బులు చేసి చూడటానికి భయనీకముగా ఉంటున్నాయి. పిల్లలు మహిళలు పెద్దలు రోడ్లమీద తిరగాలంటేనే భయపడుతున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు కోరారు.

# దగ్గుబాటి పురందేశ్వరిని కలిసిన గంకల కవిత అప్పారావు



అక్కయ్యపాలెం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు,రాజమండ్రి లోక్ సభ నియోజకవర్గం లోక్ సభ సభ్యులు దగ్గుబాటి పురం దేశ్వరిని బుధవారం నగరంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు పెన్మత్స విష్ణు కుమార్ రాజు సమక్షంలో 48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ విశాఖ నగరంలో కొండవాలు ప్రాంతంలో పలు సమస్యలు నెలకొని ఉన్నాయని వాటి పై సమస్యలు పరిష్కారం చూపాలని కోరారు.ఈ సందర్భంగా గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా ప్రతి రోజు ఉదయం నుంచి రాత్రి వరకు వార్డులో పర్యటన చేస్తూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం జీవీఎంసీ కౌన్సిల్ లో గళం వినిపించి సమస్య పరిష్కారం చూపుతున్న గంకల కవిత అప్పారావుకు పురందేశ్వరి అభినందనలు తెలిపారు.

# నూతన సీ.ఐ గా అప్పన్న బాధ్యతలు స్వీకరణ



పాయకరావుపేట, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్

పాయకరావుపేట మండల పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జి.ఎన్ అప్పన్న బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది నూతన సి.ఐకు శుభాకాంక్షలు తెలిపారు.ఇక్కడ ఇదివరకు పనిచేసిన సి.ఐ పి.అప్పలరాజు చోడవరం బదిలీపై వెళ్లారు.

# మెయిన్ రోడ్లనీ పార్కింగ్ గా వాడుతున్న బస్సు యజమానులు

సీతమ్మధార సెప్టెంబర్ 4 ( మేజర్ న్యూస్)



వెంకోజిపాలెం ఆంజనేయ స్వామి శివాలయం రోడ్లో బస్సులు లారీలు గూడ్స్ ఆటోలు పలు వాహనములు ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ స్థలములుగా వాడుతున్నారు అసలే సీతమ్మధార వెంకోజి పాలెం రోడ్డు విపరీతమైన ట్రాఫిక్ ఉంటుంది ఈ రోడ్లలో భారీ వాహనములు పార్కింగ్ చేయటం వలన వాహనంలో మీద ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం



సీతమ్మధార సెప్టెంబర్ 4( మేజర్ న్యూస్)

సీతమ్మధార ఏపీ ఎస్ ఈ బి కాలనీ వెళ్లే దారిలో నాణ్యత సూపర్ మార్కెట్ ఎదురుగా రోడ్డులో కల్వర్టు ఐరన్ మ్యాన్ హోల్ తుప్పు పట్టి ఒకపక్క లోనకి దిగిపోయింది దానివలన పాదచారులు కానీ వాహనదారులకు కానీ ప్రమాదం ఉంది ముఖ్యముగా ఫాదచారులు చూసుకోకుండా అందులో కాలు పడితే కాలు విరిగిపోవడం కాయం దీనికి సంబంధించిన అధికారులు దీనిపై దృష్టి సారించవలసిందిగా కోరుతున్నారు.

# ఆయుర్వేద వైద్యంతో సీజనల్ వ్యాధులకు చక్కని ఉపశమనం

## ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ తెర్లి హేమాక్షి వెల్లడి

## -పలు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహణ -విషజ్వరాలు ప్రబలకుండా ఉండేలా ముందస్తు జాగ్రత్తలు




గరుగుబిల్లి, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్:

ఆయుర్వేద వైద్యంతో సీజనల్ వ్యాదులకు చక్కని ఉపశమనం ఉంటుందని బూర్జ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ తెర్లి హేమాక్షి అన్నారు. సీతానగరం మండలంలోని కె వెంకటాపురం గ్రామంలో బుధ వారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంను నిర్వహించారు. ఈవైద్య శిబిరంలో డాక్టర్ హేమాక్షి పలు ఆరోగ్య సమస్యలతో ఉన్న వారికి తనిఖీ నిర్వహించిన అనంతరం మందులు అందజేశారు. గ్రామంలో అరవై మందికిపైగా వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు. ఆరోగ్య పరంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది పద్మ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మల్లేశ్వరరావు



దేవరాపల్లి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:

పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా టి. మల్లేశ్వరరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 2012 బ్యాచ్‌కి చెందిన ఈయన గతంలో పెదబయలు, సబ్బవరం, కె.కోటపాడు, పరవాడ మండలాల్లో సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లేశ్వరరావు మాట్లాడుతూ దేవరాపల్లి మండలంలో శాంతి భద్రతలు అదుపులో ఉంచడం, అసాంఘిక కార్యకలాపాలు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. బాధ్యతలు చేపట్టిన ఎస్సై మల్లేశ్వరావును ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు కలిసి అభినందనలు తెలియజేశారు.

# స్త్రీనిధి రుణాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## ఏపీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు వెల్లడి

గరుగుబిల్లి, ఆగస్టు8, మేజర్ న్యూస్:



మహిళా సంఘాల సభ్యులు ఆర్థి కంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశం తో ప్రభుత్వం స్త్రీనిధి రుణాలతో పాటు, బ్యాంకుల నుంచి పెద్ద మొత్తంలో రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని మండల వెలుగు ఏ పి ఎం పెదిరెడ్ల అప్పల నాయుడు అన్నారు. మండల కేం ద్రంలోని గ్రామైక్యసంఘం ప్రత్యేక సమావేశం బుధవారం క్లస్టర్ కోఆర్డి నేటర్ చందాన తిరుపతిరావు ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఏ పి ఎం అప్పలనాయుడు మాట్లాడుతూ మహిళాసంఘం సభ్యులకు స్త్రీనిధి రుణాలు 50వేల రూపా యలు మేర మంజూరు చేయడం జరిగేదని ప్రస్తుతం లక్షరూపాయ లు వరకు రుణం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మహిళా సంఘాల సభ్యు లు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలకే పరిమితం అవుతున్నారు తప్ప పెద్ద వ్యాపారాలు చేసేందుకు ముందుకు రావడంలేదని పేర్కొన్నారు. గరుగుబిల్లి క్లస్టర్ కోఆర్డినేటర్ చందాన తిరు పతిరావు మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు తిరిగి సకాలంలో చెల్లించాలని కోరారు. ఈసమావేశంలో వివోఏ ఇజ్జురో తు గౌరి, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురం లో ఉచిత పశు వైద్య శిబిరానికి విశేష స్పందన

## -పాడి పశువుల గర్భకోశ వ్యాధులకు ప్రత్యేక చికిత్స

చోడవరం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్




మండలంలోని లక్ష్మీ పురం గ్రామంలో మం గళవారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పశు సమర్ధక శాఖ అధికారి డాక్టర్ వి ప్రసాద్‌రావు, పశు గనాభివృద్ధి సంఘం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ బి రామ్మోహన్ రావు పాల్గొని పాడి పశువుల గర్భకోసవ్యాధులు, చికిత్స, పశుపోషణ మెలకువ లపై పాడి రైతులకు వివరించారు. గర్భకోశ వ్యాధులు, చికిత్స, 500 రూపాయలకు లింగ నిర్ధారిత వీర్యం, సంచార పశు ఆరోగ్య సేవలు తదితర వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. అవసరమైన పశువులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్లు, లివర్ టానిక్‌లు, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య శిబిరంలోని 45 గర్భకోసవ్యాధుల పశువులకు, 26 ఎదకురాని పశువులు, 19 చూడు పశువులకు, 42 పశువులకు సాధారణ చికిత్సలను పశు వైద్యాధికారులచే చికిత్స అందించారు. 35 ఫెయిలకు నట్ట నివారణ మందులు పంపిణీ చేసి, 125 పశువులకు గాలి కుంటి వ్యాధి టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎస్ గణపతి, ఎంపీటీసీ వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ భూతనాథ్ నాని కుమార్, మాజీ సర్పంచ్ ఎస్ సత్య రావు, పాల సంఘం అధ్యక్షులు రమేష్, పశు వైద్యాధికారులు డా.పి.బాను బాబు, టి.ప్రశాంత్ కుమార్, లిఖిత, గణేష్, శివ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్లు, సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయానికి రూ.2 లక్షలు విరాళం



చీపురుపల్లి సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్

పట్టణ శివారులో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం పక్కి వెంకటేశ్వర రావు కుమారుడు పక్కి శ్రీరామ సతీష్, అర్చన కుటుంబ సభ్యులు రూ.101000 ట్రస్ట్ సభ్యులు అప్పికొండ ఆదిబాబు, ఎస్‌వి జి శ్రీనివాసరావు, గంట్యాడ విష్ణుమూర్తి , దాసరి రవి శంకర్ లకు అందజేశారు. అలాగే అయ్యప్ప ఆలయ నిర్మాణం నిమిత్తం విశాఖ పట్నం వాస్తవ్యులు కోనేటి లక్ష్మణరావు భార్య రమణమ్మ కుమార్తె సుధారాణి కుటుంబ సభ్యులు రూ.101000 ట్రస్ట్ సభ్యులకు అందజేశారు.

# ఉన్నత పాఠశాలకు స్పోర్ట్స్ కిట్‌లు

భోగాపురం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్




గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు చక్కని చదువుతో పాటు క్రీడల్లో కూడా పూర్తి స్థాయిలో రాణించాలని దివిస్ కంపెనీ హెచ్.ఆర్ మేనేజర్ సురేష్ అన్నారు. భోగాపురం మండలం, తూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దివిస్ ఫార్మా కంపెనీ సాఫ్ట్ బాల్ స్పోర్ట్స్ కిట్ ను అందజేశారు.ఆయన మాట్లాడుతూ పిల్లలు చక్కని విద్యాబుద్ధులు నేర్చు కోవడంతో పాటు క్రీడల్లో రాణించి, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని తల్లిదండ్రులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. కావున విద్యార్థులు తమ తల్లి దండ్రుల కోరికను తీర్చే విధంగా ముందుకు అడుగు వేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం ఇటీవల జరిగిన క్రీడా దినోత్సవం సందర్భంగా 2. 25 లక్షల విలువైన క్రీడా సామాగ్రిని పాఠశాలకు అందించారు. హెచ్ఎం వి.అప్పన్న, వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

# 1వ వార్డు స్కూలుకు పరిమి భువనేశ్వరి గ్యాస్ సిలిండర్ అందజేత

తగరపువలస, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్ :



జీవీఎంసి 1వ వార్డ్ బాలాజీనగర్ ఎం. పి. ప్రైమరీ స్కూల్ హెచ్. ఎం. ఎ .శారద, మోహన్, స్కూల్ సిబ్బంది వంట చేయుటకు గ్యాస్ లేక ఇబ్బంది పడుతున్న విషయం 1వ వార్డ్ జనసేన పార్టి ఇంచార్జ్ శ్రీమతి పరిమి భువనేశ్వరి (తాతా రవి)కి తెలియచేయగా తక్షణమే స్పందించి తన సొంత నిధులతో గ్యాస్ సిలెండర్ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు తమ్మిన సూరిబాబు, గరే చంద్రమౌళి, దొంతల పైడిరాజు, గరే సదానంద, పరిమి ప్రీతం, తమ్మిన అశోక్, పందిరి తారాకేష్, అరుణ, ముక్కాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ



చోడవరం, సెప్టెంబర్ 4 ,మేజర్ న్యూస్

చోడవరం పట్టణంలోని స్వయంభు విఘ్నేశ్వర స్వామి ఆలయం కళామందిరం వద్ద మట్టి వినాయక విగ్రహాలను స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. చోడవరం సద్భావన టీం సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మాదిరెడ్డి జోగినాయుడు, టిడిపి నాయకులు, సద్భవన టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం పాలెం సీఐగా బాధ్యతలు చేపట్టిన బాలకృష్ణ



మధురవాడ, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్

విశాఖలోనే అత్యంత పెద్ద పోలీస్ స్టేషన్ అయినా పీఎం పాలెం పోలీస్ స్టేషన్‌కు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా గేదెల బాలకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ పీఎం పాలెం పోలీస్ స్టేషన్లో ఉన్న పెండింగ్ కేసులు సత్వరమే పరిష్కరిస్తామని అలాగే శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలిగించిన ఎంతటి వారైనా కఠిన చర్యలు ఉంటాయని, గంజాయి ఈవ్ టీజింగ్ వంటి వాటిపై దృష్టి సారిస్తామని అన్నారు. అలాగే పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చాలా సమస్యలు ఉన్నాయని వాటిని గాడిలో పెడతామని అన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు..

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసి, విద్యార్థులు గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటుపడకుండా చూడాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వ్యక్తులకు చికిత్స అందించేందుకు వెంటనే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో బెడ్స్ తో కూడిన డ్రగ్స్ అడిక్షన్ సెంటరును పూర్తి స్థాయిలో నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు డా. బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. మినిస్ట్రీ ఆఫ్ హెరీం ఎఫైర్స్ ఆదేశాలపై ప్రతీ మాసం నార్కోటిక్ కో–ఆర్డినేషను కమిటీ సమావేశం నిర్వహిస్తామని, మాదక ద్రవ్యాల నియంత్రణకు ఆయా శాఖలు చేపట్టిన చర్యలను ఈ సమావేశంలో ఇకపై వివరించాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ, పోలీసులు నిర్వహించిన దాడుల్లో జిల్లాలో ఎక్కడా గంజాయి సాగు ఉన్నట్లుగా ఎటువంటి ఆధారాలు లేవన్నారు. అయితే, సరిహద్దు జిల్లాలైన ఎఎస్ఆర్, ఒడిస్సా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుండి జిల్లా మీదుగా హైదరాబాద్, బెంగుళూరు, ఢిల్లీ మరియు ఇతర ప్రాంతాలకు గంజాయి రవాణ జరుగుతుందన్నారు. ఈ రవాణను నియంత్రించేందుకు గంజాయి రవాణ జరుగుతున్న ఏడు మార్గాలను గుర్తించి, ఆయా మార్గాల్లో డైనమిక్ వాహన తనిఖీలను విస్తృతం చేసామన్నారు. ఈ డైనమిక్ వాహన తనిఖీలను ప్రతీ రోజూ పది ప్రాంతాల్లో ఆకస్మిక సమయాలు, స్థలాల్లో చేపడుతున్నామన్నారు. అంతేకాకుండా, ఇప్పటి వరకు ఉన్న బొడ్డవర చెక్ పోస్టుకు అదనంగా మరో నాలుగు చెక్ పోస్టులను పిట్టాడు, పాత బొబ్బిలి, కొట్టక్కి, తుమ్మికాపల్లి వద్ద ఏర్పాటు చేసి, వాహన తనిఖీలను ముమ్మరం చేసామన్నారు. విజయనగరం, గజపతినగరం, ఎస్.కోట, నెల్లిమర్ల, రాజాం ప్రాంతాల్లో గంజాయి వినియోగించే కొన్ని ప్రాంతాలను హాట్ స్పాట్స్ గా గుర్తించి, ఆయా ప్రాంతాల్లో దాడులు నిర్వహించి, పెడ్లర్స్, కంజ్యూమర్స్ పై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ఆర్టీసి, మెరైన్, డ్రగ్స్ అధికారులు వారి పరిధిలో గంజాయి రవాణా జరగకుండా చర్యలు చేపట్టాలని, ప్రయాణికులను, వారితో తీసుకొని వచ్చే లగేజీలను నిశితంగా పరిశీలించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విద్యా సంస్థల్లో ఇప్పటికే పోలీసుశాఖ అవగాహన కార్యక్రమాలను చేపట్టి, విద్యార్థులను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వలన కలిగే అనర్థాలను వివరించి, అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో ప్రతీ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఎవరైనా విద్యార్థి మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లుగా గుర్తిస్తే, అతడికి సకాలంలో చికిత్స అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. జి.ఎస్.టి., ఫారెస్టు, రవాణ, మెరైన్, రెవెన్యూ, పోలీసు మరియు ఇతర శాఖలు సంయుక్తంగా వాహన తనిఖీలు చేపట్టే విధంగా చర్యలు చేపడితే గంజాయి రవాణను నియంత్రించవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. గంజాయి లభ్యం కానీ పరిస్థితుల్లో మత్తు పదార్థాలకు అలవాటు పడిన వ్యక్తులు మెడికల్ షాపుల్లో మత్తును కలిగించే కొన్ని డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నారని, వాటిని విక్రయించకుండా డ్రగ్స్ డిపార్టుమెంటు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు. ఈ సమావేశంలో డ్రగ్స్ కంట్రోల్ ఎడి జే. రజిత, ఫారెస్టు ఆఫీసరు ఎన్. వెంకటేష్, డీఎం అండ్ హెచ్ ఓ. డా. ఎస్.భాస్కరరావు, జెడ్పి సిఈఓ ఎల్.ఎన్.వి.శ్రీధర్ రాజా, సెట్విజ్ సిఈఓ రామగోపాల్, ఎస్సీ కార్పొరేషను ఈడిఎం. సుధారాణి, సోషల్ వెల్ఫేర్ డిడి బి. రామనాథం, సైక్రియాటిస్టు డా. మల్లిక, డిఎస్పీలు ఆర్.గోవిందరావు, పి.శ్రీనివాసరావు, ఆర్డీఓలు ఎంవి సూర్యకళ, సాయిశ్రీ, బి.శాంతి, డిటిసి డి.మణికుమార్, ఎక్సైజ్ డిపి అండ్ ఈఓ ఎన్వీ రమణ మరియు ఇతర శాఖల ముఖ్య అధికార్లు, ఎన్జిఓలు పాల్గొన్నారు.

# జిల్లాలో క్రూయిజ్ పర్యాటకానికి ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

నొక్కిచెప్పారు. పర్యటనలో భాగంగా భీమిలి పరిధిలోని పలు ప్రాంతాలను ఆయన సందర్శించారు. ముందుగా భీమిలిలోని సెయింట్ పీటర్ చర్చిని, సమీపంలో ఉన్న డచ్ సెరిమెనీ సమాధులను సందర్శించి అక్కడి విశేషాలను తెలుసుకున్నారు. ఫాగ్ స్టాఫ్ సెమెట్రీలోని కట్టడాలను, సమాధులను, స్థూపాలను పరిశీలించిన ఆయన అక్కడి విశేషాలను ఫోనులో బంధించారు. అక్కడ నుంచి వెళ్లి భీమిలి లైట్ హౌస్ను చూసి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం అక్కడ నుంచి తొట్లకొండ చేరుకున్న ఆయన అక్కడి కట్టడాలను పరిశీలించారు. విశేషాలను తెలుసుకున్నారు. వ్యూ పాయింట్ నుంచి సాగరాన్ని వీక్షించారు. రుషికొండ బీచ్ లోని ఇప్పటి వరకు అమలు చేసిన పర్యాటక పద్ధతుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. టూరిజం బోటింగ్ కంట్రోల్ రూమ్ను సందర్శించి దాని నిర్వహణకు సంబంధించి అధికారులకు సూచనలు చేశారు. నగర పరిధిలోని అన్ని పర్యాటక ప్రాంతాల్లో వీలైనంత త్వరగా అభివృద్ధి పనులు చేపట్టాలని, కనీస వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తొట్లకొండపై మరుగుదొడ్లు కట్టించాలని, ఇతర ప్రాంతాల్లో ఉన్న మరుగుదొడ్లను సక్రమంగా నిర్వహించాలని చెప్పారు.

### 5 నుంచి 12 గంటల పాటు తిరిగేలా ప్యాకేజీలు

విశాఖ అందాలను వీక్షించేందుకు వచ్చిన విదేశీ పర్యాటకులకు ఇక్కడ టూరిజం ప్రాంతాలను చూపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వారు ఐదు నుంచి 12 గంటల పాటు సమయం వెచ్చించేలా ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్రూయిజ్ టూరిజానికి ప్రాధాన్యత ఇవ్వాలని, విదేశీ పర్యాటకులను విశేషంగా ఆకట్టుకోవాలని సూచించారు. వారు ఇక్కడ ఉండేలా.. అధిక సమయం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కలెక్టర్ వెంట టూరిజం ఆర్డీ ఫణి శ్రీనివాస్, టూరిజం ఉన్నతాధికారి దాస్, అధికారులు ఉన్నారు.

# రెడ్ క్రాస్ సేవలు వెలకట్టనివి

(మొదటి పేజీ తరువాయి)

రోజు ఇండియన్ రెడ్ క్రాస్ శ్రీకాకుళం శాఖ నుండి చిరు సాయాన్ని అందిస్తున్నామని, ఇందులో భాగంగా సుమారు రూ. 5,50,000 విలువ చేసే 12వేల లీటర్ల తాగునీరు, పది కార్టన్ల బిస్కెట్స్, వంద దోమతెరలు, ఐదు వందల ఆహారపు కిట్లు, దుప్పట్లు, తువ్వాళ్లు మొదలగు అవసరాల సరుకులను సిద్ధం చేశామన్నారు. ఈ మహోత్తర కార్యక్రమానికి ధనరూపేణ, వస్తు రూపేన అండగా నిలిచిన ఎంవి రమణ మూర్తి వెల్ఫేర్ సొసైటీ, సి.వి నాగజ్యోతి వెల్ఫేర్ సొసైటీ, మళ్ళా కళ్యాణ్ చక్రవర్తి కుటుంబ సభ్యులు, న్యూ సెంట్రల్ స్కూల్, డా. సోమేశ్వర రావు, వరం చారిటబుల్ ట్రస్ట్, దుర్గ ధీరజ్ చారిటబుల్ ట్రస్ట్, డా. నిక్కు అప్పన్న, బి. చిన్మయ రావు, రాజాం పొట్ట చిట్టిబాబు, కిరణ్, సీనియర్ సిటిజన్ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రటరీ బి. మల్లేశ్వర రావు, ట్రెజర్ కె. దుర్గ శ్రీనివాస్, ఇంటర్నల్ ఆడిటర్ వైకుంఠ రావు, ఎంసీ మెంబెర్స్ పి.శ్రీకాంత్, చక్రవర్తి, కళ్యాణ్, అకౌంట్స్ మేనేజర్ బి. సతీష్ కుమార్, ప్రోగ్రాం మేనేజర్ జి.రమణ, జాతీయ అవార్డు గ్రహీత పి.చైతన్య కుమార్, ప్రతినిధులు నంది.ఉమా శంకర్, నారా.హర్షవర్ధన్, కోఆర్డినేటర్ ఉర్లం.శివతేజ, జెఆర్సీ, వైఆర్సీ విద్యార్థులు, బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు 90 లక్షలు మంజూరు

## - ఎమ్మెల్యే బండారుకు కృతజ్ఞతలు తెలిపిన కిలపర్తి, కూటమి నాయకులు

దేవరాపల్లి, సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్



దేవరాపల్లి మేజర్ పంచాయతీలో వివిధ అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి రూ.90 లక్షలు ఎన్ఆర్ఈజిఎ నిధులు మంజూరు చేసినట్లు కూటమి నాయకులు, మాజీ ఎంపీపీ, ఉప సర్పంచ్ కిలపర్తి భాస్కరరావు తెలిపారు. సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ అధ్యక్షతన బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో కిలపర్తి భాస్కరరావు వివరాలను వెల్లడించారు. సిసి రోడ్ల నిర్మాణాలకు,రూ.40 లక్షలు, డ్రైనేజీలకు రూ.35.50 లక్షలు, మెయిన్, దళితుల స్మశాన వాటికలకు మిగతా నిధులు ఖర్చు చేస్తామన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే త్వరితగతిన పనులు చేపడతామన్నారు. వీటితో పాటు గ్రామంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పనులు కూడా జరుగుతా యన్నారు. ప్రస్తుతం పార్కు నిర్మాణానికి 50 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. వీటితో ప్రజలకు ఉపయోగపడే విధంగా వసతులు సమకూరుస్తారని తెలిపారు. దేవరాపల్లిలో ప్రస్తుతం జల జీవన్ మిషన్ పథకం ద్వారా చేపడుతున్న పనులు వేగవంతం అవుతున్నాయని, ట్రయల్ రన్ పనులు పూర్తికాగానే యధావిధిగా రోడ్లను పూడ్చే పనులు చేపడతామన్నారు. దేవరాపల్లిని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎమ్మెల్యే బండారు చూపించిన చొరవకు పంచాయతీ పాలకవర్గ సభ్యులు, కూటమి నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హయాంలో గ్రామాల అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించనున్నారని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, వార్డు మెంబర్లు బంధం అప్పలరాజు, దీవి శంకర్, కొల్లి ఈశ్వరరావు, గవిరెడ్డి దేవుళ్ళు, తామరపల్లి సన్యాసిరావు, సిమ్మ అప్పన్న, టిడిపి క్లస్టర్ ఇన్చార్జి గుల్లిపల్లి అర్జునరావు, హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ వారాది దేవుళ్ళు, అల్లు అబద్ధం, బండారు అప్పలనాయుడు, సబ్బవరపు మాలిబాబు, సబ్బవరపు శివశంకర్, కొల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జీవామృతంతో అధిక పంట దిగుబడి

బాడంగి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:



మండలంలోని ముగడ గ్రామంలో బుధవారం వ్యవసాయ అధికారి కే శిరీష ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం ను నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె రైతుల కి ప్రస్తుతం వరి పంటలో ఎరువులు, చీడపీడలు యాజమాన్యం గురించి అవగాహన కల్పించారు రైతులంతా రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి ప్రత్యమ్నయంగా జీవామృతం వాడాలని తద్వారా తక్కువ పెట్టుబడితో ఆరోగ్యకరమైన అధిక పంట దిగు బండి సాధించవచ్చునని ఆమె తెలిపార రాబోయే మూడు రోజుల్లో తుఫాన్ హేచ్చరికలు ఉన్నందున రైతులు అప్రమత్తం గా ఉండాలని, వర్షపు నీరు బయటకు పోయే మార్గాలు చేసుకోవాలని మరియు తెగుళ్ల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున గట్లు మీద కలుపు గడ్డి లేకుండా చేసి గట్లు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి అని సూచించారు ఈ పంట నమోదుకి ఈ నెల 15వ తేదీ ఆఖరి కాబట్టి ప్రతి రైతు తప్పనిసరిగా సాగు చేయు పంటలు వివరాలుతో ఆర్ ఎస్ కె సిబ్బంది వద్ద పంటలు నమోదు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో ఆమెతోపాటు వి ఏ ఏ లు ప్రసాద్, సాయికుమార్,రైతులజట్టు నుండి ఎఫ్ పి ఓ ఎల్ ఈశ్వరరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, పొలంబడి రైతులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు అండగా శ్రీకాకుళం లయన్స్ క్లబ్

### పశంసించిన జిల్లా కలక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, సెప్టెంబర్ 04, మేజర్‌న్యూస్:



తుఫాన్ బాధితులకు అండగా లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అండగా నిలవటం హర్శనీయమని, ముందస్తు సేవలకు, నిస్వార్ధ సేవలకు చిరునామ లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అని జిల్లా కలక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. రాష్ట్రమంతా వరదలతో బాధపడుతున్న బాధితుల సహాయార్ధం మంగళవారం రాత్రి రూ. 25 వేల రూపాయల చెక్కు సిఎం రిలీఫ్ ఫండ్ కు లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అందజేయడం గొప్ప విషయమన్నారు. ప్రతి రోజూ పలు పత్రికలలో వస్తున్న నిత్య సేవా కథనాలను చూస్తున్నామని, నిరంతర నిస్వార్ధంగా సేవలు కొనసాగించాలన్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణ బాధ్యతను తీసుకోవాలని, విద్యార్థులకు, ప్రజలకు ఉపయోగాడే అవగాహన కార్యక్రమాలను సైతం నిర్వహించి అందరిలో చైతన్యం తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెంట్రల్ మెంటర్ నటుకుల.మోహన్, మార్కెటింగ్ ఛైర్పర్సన్ ఉర్లం. శివతేజ, సభ్యులుగుత్తూ. చిన్నారావ్, డా. పైడి.ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పెరుమాలిలో ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు

తెర్లాం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:



పౌష్టికాహార మాస ఉత్సవాలలో భాగంగా బుధవారం పెరుమాలి అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బాడంగి ఐ సిడిఎస్ పెరుమాలి సెక్టార్ ఇంచార్జ్ సూపర్వైజర్ ఉషారాణి గర్భిణీలకు తల్లులకు పోషక విలువలు కలిగిన పదార్థాలను ప్రదర్శన ఏర్పాటు చేసి సవివరంగా అందించారు. పోషణ మహా కార్యక్రమాల ద్వారా పంపిణీ జరుగుతున్న పథకాలు సద్వినిచేసుకోవాలని పోషక విలువలు కలిగిన పదార్థాలనే సేవించాలని తల్లులకు సూచించారు.ముఖ్యంగా ఆకుకూరలు తినాలని తద్వారా ఆరోగ్యం మెరుగు పడేలా పదార్థాలు సేవించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో పెరుమాలి అంగన్వాడి కార్యకర్తలు సునీతలక్ష్మి విజయభారతి. ఆయాలు గర్భిణీలు బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## అనుమతులు లేని గణేష్ మండపాల కమిటీలపై చర్యలు

### కొత్తకోట సీఐ కోటేశ్వరరావు

రావికమతం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:



గణేష్ నవరాత్రి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసుకునే కమిటీలు విధిగా అనుమతులు తీసుకోవాలని కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు తెలిపారు. బుధవారం అయినా విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం అనుమతుల కోసం సింగిల్ విండో విధానం ప్రవేశ పెట్టామన్నారు. గతంలో అగ్నిమాపక, విద్యుత్, పోలీస్ శాఖ ల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉండేదన్నారు. కాని ప్రభుత్వం ఈఏడాది సింగిల్ విండో విధానం ఆమలు చేసిందన్నారు.దరఖాస్తు చేసుకొనేవారు 7995095800 నెంబర్ కు వాట్సాప్లో HI అని మెస్సేజ్ చేస్తే అనుమతులు కు అవసరమైన విధి విధానాలు సంబంధిత ఫోన్ కు వస్తుందన్నారు. సర్కిల్ పరిధిలో రోలుగుంట, రావికమతం, కొత్తకోట, బుచ్చెయ్యపేట ఎస్సైలకు వీటిపై అవగాహన కల్పించామన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రశాంత వాతావరణం ప్రశాంతంగా జరుపుకోనే విధంగా ఉత్సవ కమిటీలు బాధ్యత తీసుకోవాల న్నారు. ఎటువంటి అల్లర్లకు పాల్పడిన ఉత్సవ కమిటీ పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..ఈకార్యక్రమంలో కొత్తకోట ఎస్సై లక్ష్మణరావు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా విద్యావతి

రావికమతం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:



అనకాపల్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎస్‌టిపి విద్యావతిని ఎంపిక చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆమె రావికమతం మండలం అర్జాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈమె పని చేసిన పాఠశాలలో నూరు శాతం బడి ఈడు పిల్లలు నమోదు, నూరు శాతం హాజరు, డ్రాప్స్ నివారణ, విద్యా స్థాయి గణనీయంగా పెంపు, ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో కూడిన విద్య బోధించడం తో విద్యార్థులతో పాటు, తల్లిదండ్రులు కూడ గౌరవిస్తున్నారు. విశాఖపట్నంలో స్నేహబాల రిసోర్స్ పర్సన్ గా పనిచేస్తున్న కాలములో బాల నేరస్తులను గుణాత్మకంగా తీర్చిదిద్దడం లో ఉత్తమ ఫలితాలు సాధించారు. వీటిని పరిగణలోకి తీసుకున్న జిల్లా యంత్రాంగం ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తించి, గురుపూజోత్సవం సందర్భంగా గురువారం ఆమెను సత్కరించనున్నారు. మండలానికి చెందిన ఉపాధ్యాయురాలు విద్యావతి అవార్డుకు ఎంపిక కావడం పట్ల పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి జిపిఎస్ నాయుడు సహచర ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## బాధితులకు బాసటగా మున్సిపల్ కార్మికులు

### - బస్సును జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, సెప్టెంబర్ 04, మేజర్‌న్యూస్:



విజయవాడలో వరదల కారణంగా ఇబ్బందులుపడుతున్న బాధిత ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు శ్రీకాకుళం మున్సి పల్ కార్మికులు విజయవాడకు బయలుదేరారు. ఈ బస్సును శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల కారణంగా విజయవాడ ప్రాంతంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి సహాయ సహకారాలు అందించేందుకు మానవతాదృక్పథంలో జిల్లాకు చెందిన మున్సిపల్ కార్మికులను విజయవాడ తరలించినట్టు వివరించారు. జిల్లా నుంచి పలు స్వచ్ఛంద సంస్థలు స్పందించి పెద్ద ఎత్తున ఆహార పదార్థాలు, దుస్తులు అందజేయడం గొప్ప విషయమన్నారు. విపత్తుల సమయంలో బాధితులను ఆదుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని, వారికి చేయూత నందించేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విరాళాలు అందజేసి బాధితులకు బాసటగా నిలవాలని ఎమ్మెల్యే శంకర్ కోరారు.

## భావితరాల భవితకు మార్గదర్శకుడు ఉపాధ్యాయుడు

### పదవీ విరమణ సన్మాన సభలో బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన ప్రకటన

తెర్లాం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:



భావితరాల భవిష్యత్తుకు మార్గదర్శకుడు ఉపాధ్యాయుడు అనీ బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ ఆర్ కె రంగారావు (బేబీ నాయన) అన్నారు . బుధవారం నెమలం గ్రామంలో పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు వేగీ రెడ్డి అప్పలనాయుడు దంపతుల సన్మాన సభకు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పదవుల ఉద్యోగుల కన్నా ఉపాధ్యాయ వృత్తి ఎనలేని గౌరవాన్ని కీర్తిని ప్రతిష్టింపచేస్తాదని ఆయన అన్నారు. నా దృష్టిలో ఉపాధ్యాయుడు ఓ దిక్సూసి అని అభివర్ణించారు.. అలాంటి వృత్తిలో పదవీ విరమణ పొందిన వేగిరెడ్డి అప్పలనాయుడు మాస్టారు 34 ఏళ్ళు ఉపాధ్యాయ వృత్తి చేపట్టి ఎంతో మంది పిల్లల భావితరాల భవిష్యత్తుకు పునాది వేసిన ఉపాధ్యాయుడిగా అతని సేవలు అనిర్వచనీయమన్నారు. అతని శేష జీవితం నిండు నూరేళ్ల ఆనందమయంగా ఆహ్లాదకరంగా వర్ధిల్లాలని ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇచ్చి అతనిని కాపాడాలని ఆయన కోరారు. అలాగే మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు మాట్లాడుతూ అద్వితీయమన్నారు. అందుకు ఉదాహరణ ఈనాడు సన్మాన సభకు అన్ని వర్గాల ప్రజలు అతని అభిమానులు శ్రేయోభిలాషులు తండోపతండాలుగా వచ్చి అతని పదవీ విరమణ సన్మానం సభకు హాజరపట్ల అతను సేవలను ఏ విధంగా అందించారు తెలుస్తోందనీ కొనియాడారు.. అలాగే మండల విద్యాశాఖ అధికారి జి త్రినాధ రావు మాట్లాడుతూ అప్పలనాయుడు మాస్టర్ సేవలు కొనియాడారు. అలాగే యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మండల యుటిఎఫ్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి జి మునిస్వామి శంకర్రావు మాస్టర్లు పదవీ విరమణ పొందిన అప్పలనాయుడు మాస్టారు సేవలను ప్రస్తుతించారు. అలాగే రాజాం పట్టణానికి చెందిన రవీంద్ర భారతి శ్రావణ విద్యాసంస్థల అధినేత శిర రామారావు పదవీ విరమణ చేసిన అప్పలనాయుడు మాస్టారు సేవలను సంక్షిప్తంగా తెలియజేశారు. తొలిత ప్రముఖ తెలుగు ఉపాధ్యాయుడు పండితులు కరణం శంకర రావు మాస్టార వ్యాఖ్యానంతో సన్మాన సభను హొరెత్తించా రు . అనంతరం బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన గాదె శ్రీనివాస నాయుడు చేతులమీదుగా పదవి విరమణ చేసిన వేగీ రెడ్డి అప్పలనాయుడు దంపతులను ఘనంగా సన్మానించే సత్కరించారు .అదేవిధంగా పలు గ్రామాల నుంచి ఉపాధ్యాయులు అభిమానులు స్నేహితులు బంధువులు నెమలాం ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయ తర సిబ్బంది గ్రామస్తులు తండోపతండాలుగా విచ్చేసి సన్మాన సత్కారాలు అందజేశారు.. ఎంపీపీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఆనందరావు మాస్టారు అధ్యక్షతన సన్మాన సభ జరిగింది కార్యక్రమంలో హాజరైన వారిలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నరేష్ పల్లె వెంకట నాయుడు మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు పలు గ్రామాల దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు బంధువులు స్నేహితులు గ్రామస్తులు హాజరయ్యారు.

## పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు తగ్గించాలి



నరసన్నపేట, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:

సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలపై 1వ తేదీ నుంచి 6వ తేదీ వరకు జరిగే ప్రచార, నిరసన కార్యక్రమాలకు సంబంధించి వాల్ పోస్టర్ ను టెక్కలి కేంద్రంలో విడుదల చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం యుగంధర్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని, కూరగాయల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయని అన్నారు. ధరలు నియంత్రణ లేకపోవడంతో పేద, సామాన్య,మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనేకసార్లు పెంచి సామాన్య ప్రజలకు అవస్థలకు గురి చేసిందని అన్నారు. జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్న అధిక ధరలను అరికట్టి, పెరిగిన ధరలను తగ్గించాలన ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వాలు సామాన్యుల జీవితాల గురుంచి ఆలోచించాలని, వాళ్ళు సంపాదించే రోజు కూలి పెరిగిన ధరలకే సరిపోవడం లేదు. కబట్టి ప్రభుత్వాలు సామాన్యుల గురుంచి ఆలోచించి నిత్యావసర ధరలు తగ్గించాలని అన్నారు.

**డిమాండ్స్ :** పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి- ధరల స్థిరీకరణకు బడ్జెట్లో తగు నిధులు కేటాయించాలి- అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి- ఆహార భద్రత చట్టం అమలు చేయాలి- పెట్రోల్,డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలి- రేషన్ కార్డుదారులకు ఈకేవైసి ప్రక్రియ సులభతరం చేయాలని పై డిమాండ్ల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కుమార్ రామారావు, సింహాచలం, రాము, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు

## వీక్షిత్ లక్ష్యంపై దృష్టి సారించాలి

### : మెప్మా పి.డి కిరణ్ కుమార్

శ్రీకాకుళం, సెప్టెంబర్ 04, మేజర్‌న్యూస్:




వీక్షిత్ ఆంధ్రా 2047 విజన్ లక్ష్యంగా పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషిచేయాలని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పథక సంచాలకులు ఎం.కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక రైతుబజార్ దరి పట్టణ మహిళా సామాజిక వనరుల కేంద్రంలో మెప్మా జిల్లా సిబ్బందికి, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షులకు, పట్టణ సమాఖ్యల ఆర్పీలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి.డి కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ, మెప్మా రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాలలో భాగంగా పట్టణ స్వయం సహాయక సంఘాలు, వీధి విక్రయదారులు, విభిన్న ప్రతిభావంతులలో సుస్థిర జీవనోపాధులు పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్.బి.యు సర్వేలో గుర్తించిన నిరుద్యోగ ఔత్సాహికులతో సంఘాలు ఏర్పాటు చేసి, వారికి బ్యాంకు ఋణ సౌకర్యం కల్పించడం, యాచకులతో గ్రూపులు ఏర్పాటు చేసి వారికి కూడా బ్యాంకు ఋణ సౌకర్యం కల్పించడం ద్వారా 2047 నాటికి భిక్షాటన లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి కట్టుబడి పనిచేయాలని తెలిపారు. నిరాశ్రయులను ఆదుకునేందుకై రాత్రి వసతి గృహాలను ఏర్పాటుకు సంభందిత మునిసిపల్ కమిషనర్ల సమన్వయంతో కృషిచేయాలన్నారు. పట్టణ జీవనోపాధుల మెరుగుకై అర్బన్ మార్కెట్లు, మహిళా మార్టులు, ఓ.ఎన్.డి.సి ఈ కామర్స్, ఎగ్జిబిషన్లు, వంటి నిర్వహణ ప్రతి నెలా చేపట్టేలా చూడాలన్నారు. శిక్షణా కార్యక్రమంలో మెప్మా పరిపాలనాధికారి ఎస్.వి.రమణ, అకౌంటెంట్ ఏ.వెంకటరావు, జిల్లా సిబ్బంది రాము, వెంకటరావు, భాస్కరరావు, విజయకుమారి తదితర శ్రీకాకుళం నగరపాలక, ఆమదాలవలస, పలాస-కాశీబుగ్గ, ఇచ్చాపురం పురపాలక సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.

## నిస్వార్థ సేవకు చిరునామా వరం కుటుంబం

### - రిమ్స్ అన్నపూర్ణ సేవకు రూ.25వేలు విరాళం- చెక్కును అందజేసిన ఎమ్మెల్యే గొండు శంకర్- వరం కుటుంబ సభ్యుల ఔదర్యానికి అభినందనలు



శ్రీకాకుళం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:

దివంగత మాజీ మున్సిపల్ ఛైర్మన్ అంధవరపు వరహానర్సింహం కుటుంబ సభ్యులు నిస్వార్థ సేవకు చిరునామా నిలుస్తున్నారని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. వరం జయంతిని పురస్కరించుకొని నగరంలోని రిమ్స్ ఆసుపత్రి ఆవరణలో నిర్వహిస్తున్నరిమ్స్ అన్నపూర్ణ సేవకు వరం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గొండు శంకర్ ద్వారా రూ.25వేలు చెక్కును బుధవారం అందజేశారు. సంస్థ అధ్యక్షులు సూర రామచంద్రరావు, గంగుల రమణ, సెక్రెటరీ కిల్లాన ఫల్గుణరావు, రాష్ట్ర అధ్యక్షుడు రఘుపాత్రుని లక్ష్మణరావులు ఈ సందర్భంగా యమాట్లాడుతూ వరం పేరిట ప్రతీ ఏడాది విరాళం అందిస్తున్నందుకు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రోగుల సహాయకులకు మధ్యాహ్నం, రాత్రి రెండు పూటలా నిస్వార్థంగా గత 12 ఏళ్లుగా ఆహారం అందజేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ రోగులకు, గర్భిణులకు, బాలింతలకు వేడినీటిని అందించడం, వారికి తోడుగా వచ్చే సహాయకులకు ఆహారం అందించడం గొప్ప విషయమని కొనియాడారు. అన్నదానం మహాదానంతో సమానమని చెప్పారు. మనిషి కడుపారా అన్నం తిని సంతృప్తి చెందుతాడని దానికి మించిన సేవ మరొకటి లేదని పేర్కొన్నారు. రిమ్స్ అన్నపూర్ణ సేవకు తన సహకా రం ఎల్లవేళలా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వరం కుటుంబ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పైడిశెట్టి జయంతి, కుమారులు అంధవరపు ప్రసాద్, అంధవరపు సంతోష్‌తో పాటు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలపై ఆసక్తి పెరిగేలా ప్రోత్సహించాలి

### - స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు క్రీడా పోటీల నిర్వహణకు ముందుకు రావాలి - జిల్లా బ్యాడ్మింటన్ ను రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తేవాలి - శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు

శ్రీకాకుళం, సెప్టెంబర్ 04, మేజర్‌న్యూస్:




విద్యార్థులను చిన్నతనం నుంచే క్రీడలపై ఆసక్తి పెరిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, క్రీడలకు ఆదరణ పెరగాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు ఆకాంక్షించారు. శ్రీకాకుళం జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శాంతినగర్ కాలనీలో ఉన్న డీఎస్ఏ ఇండోర్ స్టేడియం వేదికగా మూడు రోజులపాటు నిర్వహించనున్న ఏపీ రాష్ట్రస్థాయి (అంతర్ జిల్లాల) జూని యర్స్ (అండర్-19) బాలబాలికల బ్యాడ్మింటన్ చాంపియన్షిప్ పోటీలను శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని, క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన క్రీడాకారులు కరణం మల్లేశ్వరి, నీలం శెట్టి లక్ష్మీ, కాసింఖాన్ వంటి వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు పేరు తెచ్చారని చెప్పారు. బ్యాడ్మింటన్ లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పీవీ సింధు, పుల్లెల గోపీచంద్ జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారని స్పష్టం చేశారు. సాధించాలన్న తపన, పట్టుదలతో ప్రయత్నిస్తే విజయాలు సొంతమవుతాయని చెప్పారు. ఏ రంగంలోనైనా నిజాయితీతో శ్రమించే వారికి ఓటమి ఉండదని వివరించారు. విజయం ఆలస్యం కావచ్చు గాని అది శాశ్వతంగా ఉంటుందని స్పష్టం చేశారు. క్రీడాకారులు నిరంతర క్రమశిక్షణతో మెలిగి క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు. త్వరలోనే కోడిరామ్మూర్తి స్టేడియాన్ని అందుబాటులోకి తెచ్చి అన్ని క్రీడాంశాల్లో జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఇంత పాటు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం



బాడంగి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:

చిన్నారులు బాలింతలు గర్భిణీ స్త్రీలు పోషక విలువలు కలిగిన పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐ సి డి ఎస్ పి ఓ కే రాజ్యలక్ష్మి అన్నారు బుధవారం ఆమె ఆధ్వర్యంలో ముగడ రామచంద్రపురం మల్లంపేట పిన్నవలస తదితర గ్రామాల్లో గల అంగన్వాడి కేంద్రాల్లో జాతీయ పోషకాహార మాసోత్సవాలలో భాగంగా పోషకాహారం పై చిన్నారులు గర్భిణీ స్త్రీలు బాలింతలకు ఆమె అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు నెలలు నిండిన ప్రతి బిడ్డకు అదనపు పౌష్టిక ఆహారము అందివ్వాలని అన్నారు ఆరోగ్యానికి పోషక అవసరాన్ని తెలియ చెప్పడంతో పాటు పోషక పదార్థాలు లోపము వలన రక్తహీనత తక్కువ బరువుతో పిల్లలు జన్మించడం పిల్లలకు సరిగా ఎదుగుదల లేకపోవడం తదితర అంశాలపై ఆమె అవగాహన కల్పించారు అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టిక ఆహారం సద్వినియోగం చేసుకోవాలని కోరారు గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు చేసి పౌష్టికాహారం పై అవగాహన కల్పిస్తూ ఆయా గ్రామాల్లో ర్యాలీ చేశారు పిల్లల బరువు ఎత్తులను కొలిచి దస్త్రాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆమె తో పాటు అంగన్వాడి సూపర్వైజర్లు ఎస్.కె గౌరమ్మ వై వి నాగమణి ఆయా గ్రామాలఅంగన్వాడి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నెమలాం పశువుల ఆసుపత్రిను పరిశీలించిన ఎమ్మెల్యే



తెర్లాం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:

మండల పరిధిలోని నెమలం గ్రామంలో పశువుల ఆసుపత్రిని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి.ఎస్ ఆర్ కె రంగారావు( బేబీ నాయన) బుధవారం పరిశీలించారు. గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరడంతో నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదల కోసం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో అక్కడకక్కడే ఫోన్లో మాట్లాడారు. అందుకు స్పందించిన అధికారులు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు భవన నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని నిధులు మంజూరుకు తన వంతు కృషి చేస్తానని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన అధికారులను ఆదేశిస్తూ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గత కొన్ని సంవత్సరాలుగా పశువుల ఆసుపత్రి శిథిలావస్థితికి చేరుకుందని గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు అధికారుల ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజన లేకపోయిందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లి నేపథ్యంలో భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు దేశం పార్టీ మండల అధ్యక్షుడు నర్సిపల్లి వెంకట నాయుడు మాజీ జడ్పిటిసి ప్రతినిధి ఎన్ వెంకటేశ్వరరావు పార్టీ నాయకులు కరణం రమేష్ అమరపు సురేష్ కోట అప్పలనాయుడు గేదెల సత్యనారాయణ పశువుల ఆసుపత్రి డాక్టర్ జె నరేంద్ర కుమార్ స్థానిక నేతలు గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## ఆదివాసి గ్రామాలలో సమస్యల గుర్తింపుకు గ్రామసభలు

### జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి నాగ శిరీష

రావికమతం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:



గిరిజన ప్రాంతాలలో సామజిక, వ్యక్తిగత సమస్యలు తెలియ జేయాలని అనకాపల్లి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి నాగ శిరీష కోరారు. బుధవారం మండలములో చీమల పాడు ఆదివాసి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమం లో భాగంగా ఆదివాసి గ్రామాలలో విద్య, వైద్యం, రహదారి, పాఠశాలలు, విద్యుత్, రవాణా తదితర సామాజిక సమస్యలు తో పాటు వ్యక్తిగత సమస్యలైన ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు , పట్టాదారు పాసుపుస్తకాలు తదితర సమస్యలపై దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే ఈ గ్రామాల సామాజిక సమస్యలపై సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు నివేదిక ప్రభుత్వానికి ఇచ్చారన్నారు. ఈ నివేదికలో పొందుపరచని సమస్యల పైన గ్రామ సభలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. అలాగే గర్భిణీలు బాలింతలు పిల్లలకు పూర్తిస్థాయిలో టీకాలు వేయించడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు ప్రతి ఇంటికి ఉచిత గ్యాస్ కనెక్షన్ మంజూరు తదితర పథకాలపై కూడా సంబంధిత శాఖ అధికారులు బాధ్యత తీసుకుంటారని వివరించారు .. ఈ సందర్భంగా ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూములకు పట్టాలు మంజూరు చేయాలని, అజయ్ పురానికి రహదారి సౌకర్యం కల్పించాలని గిరిజనులు సభ దృష్టికి తీసుకువచ్చారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంజరి రాజు, ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ కార్యదర్శి మల్లి కళ్యాణం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధికి పదివేల ఆర్థిక సహాయం

శ్రీకాకుళం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:



విజయవాడ వరద ముంపు బాధితులకు తనవంతుగా రూ. పది వేల ఆర్థిక సహాయాన్ని విశ్రాంత తహసిల్దార్ సిహెచ్ సుభాషిని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కు అందజేశారు. రిటైర్డ్ రెవిన్యూ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, విశ్రాంత అదనపు జాయింట్ కలెక్టర్ పి రజనీకాంతరావుతో కలిసి బుధవారం ఆమె ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో అందజేశారు. సర్వం కోల్పోయి వీధిన పడిన వారిని ఆదుకునేందుకు తన వంతుగా సీఎం సహాయ నిధికి ఈ మొత్తాన్ని విరాళంగా ఇస్తున్నట్లు ఆమె చెప్పారు.

## పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులకు శ్రీకారం

### సర్పంచ్ పంగ బావాజీ నాయుడు

నరసన్నపేట, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:

నరసన్నపేట మండలం కరగాం గ్రామపంచాయతీ పరిధిలోని నారాయణ వలస గ్రామంలో గ్రామ సర్పంచ్ పంగ బావాజీ నాయుడు గ్రామంలో గల రోడ్లు, మురుగు కాలువలు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను, పరిశీలించి రోడ్లపై ఉన్న నిలువ నీటిని తొలగించి గుంతలు పూడ్చేందుకు, పాఠశాల వద్ద నడకదారిని ఏర్పాటు చేయడానికి 20 లోడ్ల కంకరు, 20 నోట్ల స్టోన్ క్రషర్ అవసరమవుతుందని గుర్తించి ఈ పనులను వారం రోజుల్లో నిర్వహిస్తామని . ఈ సందర్భంగా నారాయణ వలస గ్రామంలో రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చడానికి గాను మరియు స్కూలు భవనం వద్ద నడకదారిని ఏర్పాటు చేయుటకు గాను సుమారు 20 లోడ్ల గ్రావెల్ మరియు 20 లోడ్ల స్టోన్ క్రషర్ అవసరం ఉందని గుర్తించడం జరిగినది. రోడ్డు నిర్మాణ పనులు, వారం రోజుల్లోగా పూర్తి అయ్యే విధంగా తగిన ఏర్పాటు చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఇంటింటి కులాయి ఏర్పాటు ద్వారా రోడ్డంతా గతుకుల మయంగా మారిందని దానివల్ల నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని గ్రామస్తులు సర్పంచ్కు తెలియజేశారు. అన్ని పనులు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని సర్పంచ్ బావాజీ నాయుడు నారాయణ వలస గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పంచాయతీ సిబ్బంది గ్రమస్తులు పాల్గొన్నారు.



## జిల్లాలో బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం



శ్రీకాకుళం, సెప్టెంబర్ 04, మేజర్‌న్యూస్:

జిల్లాలో బీజేపీ సాధారణ సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్య క్రమం నగరంలోని 80 అడుగుల రోడ్డులోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు అధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ 2014లో శ్రీకాకుళం జిల్లాలో సభ్యత్వ నమోదు పెద్ద ఎత్తున జరిగిందని, ఇప్పుడు కూడా అంతకు మించి సభ్యత్వ నమోదు చేయాలని పార్టీ నాయకులను కోరారు. ఎవరు పార్టీలో చేరాలన్నా పార్టీ తలుపులు తెరిచే ఉన్నా యని, మంచి వ్యక్తులతో సంస్థాగత నిర్మాణం చేసుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు, పూడి తిరుపతిరావు, పైడి వేణుగోపాలం, శవ్వాన ఉమామహేశ్వరి, జిల్లా ఇంఛార్జ్ ఎన్.విజ యానంద రెడ్డి, బీజేపీ జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనరు చల్లా వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో అట్టాడ రవి బాబ్జీ, చింతపల్లి దుర్గారావు గాంధి, సలాన రాఘవరావుతో పాటు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## మొక్కలను బాధ్యతగా సంరక్షించాలి

### : మండల విద్యాశాఖ అధికారులు.

నరసన్నపేట, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:



నరసన్నపేట మండలం లుకలాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమములో మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణకు మొక్కలు చాలా అవసరం అని, మానవుని మనుగడకు జీవాధారమైన మొక్కలను ప్రతి ఒక్కరు నాటాలని, నాటిన మొక్కలు ఏపుగా పెరిగేందుకు అవసరమైన రక్షణ చర్యలు కూడా బాధ్యతగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ కార్యాలయ అకౌంటెంట్ సత్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తోటపల్లి కాలువకు కానరాని మోక్షం

పూసపాటిరేగ, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:



తోటపల్లి జలాశయం నుంచి పూసపాటిరేగ మండలం లో శివారు గ్రామాలకు తోటపల్లి కాలువ సాగునీరు కలగానే మిగిల్తోంది. గత పుష్కరం కిందటే తెదేపా ప్రభుత్వ హయాంలో తోటపల్లి జలాశయం నుండి కుడి ఎడమ కాలువల ద్వారా సాగునీరుకు ఇప్పుడున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంకురార్పణ చేశారు. పార్వతిపురం లో ఉన్న జలాశయం నుంచి గరుగుబిల్లి మీదగా పాలకొండ, రాజాం, చీపురుపల్లి, గరివిడి వరకు కాలువను నిర్మించి చివరికి నెల్లిమర్ల నియోజకవర్గమైన నెల్లిమర్ల, పూసపాటిరేగ మండలమైన కనిమేళ్లలో ప్రవేశించి కామవరం, గుండపు రెడ్డి పాలెం, కందివలస, గోవిందపురం మీదగా పతివాడ చేరుకొని సముద్రంలో చివరికి కలిసేలా ప్రణాళిక చేశారు. కాలులను సెర వేగంగా పూర్తి చేసినప్పటికీ అక్కడక్కడ కాలువ నిర్మాణానికి సాంకేతిక కారణాలు అడ్డంకిగా మారడంతో తోటపల్లి ప్రధాన కాలువ నిర్మాణం పూర్తిస్థాయిలో జరగలేదని చెప్పవచ్చును. ప్రధాన కాలువల నుంచి పిల్ల కాలువలు ద్వారా చెరువులకు అనుసంధానించే విధంగా పిల్ల కాలువలను ఏర్పాటు చేయవలసినప్పటికీ ఆ పనులు కూడా జరగలేదు. ప్రధాన కాలువ పూర్తయినప్పుడు మొదట లో ట్రైల్ రన్ కింద సాగునీరును విడుదల చేసినప్పటికీ సాగునీరు కాలువ ద్వారా జలకాలను సంతరించడంతో రైతుల సంతోషం వ్యక్తం చేశారు. తర్వాత రబీలో కానీ ఖరీఫ్ సీజన్లో గాని సాగు నీరును విడుదల చేయకపోవడంతో రైతులు ఆశలు అడియాసలు అయినట్లు అయ్యాయి. నెల్లిమర్ల నియోజకవర్గంలో ఉన్న సాగుభూములు వర్షాధారం మీదే ఆధారపడి ఉన్నాయి. తోటపల్లి కాలు కూడా నిర్మాణం కావడంతో ఏడాదికి మూడు పంటలు పండించి నాలుగు డబ్బులు వెనకేసుకుందామన్న రైతులు ఆశలు నీరుగార్చినట్లు అయింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో తోటపల్లి ప్రధాన కాలువకు మరమ్మత్తుల రూపంలో కొంత మేర నిధులు నిధులు విడుదల చేసేందుకు అప్పటమంత్రులు భూమి పూజను నిర్వహించినప్పటికీ పనులు మాత్రం జరగకపోవడంతో రైతులు కొంతమేర నిరాశ చిన్నారు. తోటపల్లి కాలువ ఆనుకొని భూములు అన్ని వరి ఒబాలు వేయడంతో సాగునీరు కోసం ఎదురు చూస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తోటపల్లి ప్రధాన కాలువ ద్వారా సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## గోవిందపురం జడ్పీ హైస్కూల్లో ఆత్మీయ సమ్మేళనం

పూసపాటిరేగ, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:



మండలంలోని గోవిందపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఘనంగా జరిగింది. 1994-99 కి చెందిన విద్యార్థులు తమకు విజ్ఞాన సౌరబాలను అందించిన అప్పటి గురువులను జడ్పీ పాఠశాలకు రప్పించి ఉపాధ్యాయులుగా తమకు అందించిన క్రమశిక్షణ, భవిష్యత్తు ఎదుగుదలకు ఎన్నటికీ గుర్తుండిపోతాయని విద్యార్థులు ఉపాధ్యాయుల అందించిన సేవలను కొనియాడారు. విద్యార్థి దశలో తాము చేసే చిల్లరి అల్లరి పనులను కూడా గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులు అందించిన సేవలను ఎప్పటికీ కూడా మరిచిపోలేమన్నారు. ఈ సందర్భంగా అప్పటి పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు రామారావు తో పాటు సోమేశ్వరరావు, ఆచార్యులు, సత్యనారాయణ లను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సీతంపేట ఉపాధ్యాయులు

సీతంపేట, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:

పార్వతీపురం మన్యం జిల్లాకు సంబంధించి సీతంపేట ఐటిడిఏ తరుపున అల్లిన శ్రీనివాసరావు, స్కూల్ అసిస్టెంట్ మ్యాథమెటిక్స్ జి టి డబ్ల్యూ హెచ్ ఎస్ స్కూల్ మల్లి, ఐ ముద్దులు ఫిజికల్ సైన్స్ ఆశ్రమ ఉన్నత పాఠశాల సీతంపేట, జి గౌరమ్మ జిపిఎస్ పాఠశాల సిరికొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కాబడినారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పార్వతీప రంలో మన్యం జిల్లాలో అవార్డుల ప్రధానోత్సవం లో మన్యం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయు లుగా అవార్డులు స్వీకరించబోతున్నారు వారికి ఐటిడిఏ తరపున శ్రీ ప్రాజెక్ట్ అధికారి వి వి రమణ, ఏపీవో చిన్న బాబు గ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అన్న దొర, మరియు మన్యం జిల్లా డిడి రుక్మానంద రావు ఉప విద్యాశాఖ అధికారిపి నారాయుడు లు అభినందనలు తెలిపారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా సీతంపేట ఉపాధ్యాయులు





## భాజపా సభ్యత్వ నమోదు విజయవంతం కావాలి

### రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని



పార్వతీపురం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:

ప్రపంచ స్థాయిలోనే ఏ రాజకీయ పార్టీలకు లేని అత్యధిక సభ్యత్వం నమోదు కలిగిన పార్టీగా భారతీయ జనతా పార్టీ ప్రత్యేకతను చాటుకుందని ఆ పార్టీ రాష్ట్ర శాఖ కార్యదర్శి రెడ్డి పావని తెలిపారు. బుధవారం ఉదయం రాష్ట్రవ్యాప్తంగా మొదలైన పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ జిల్లా శాఖ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఆరు సంవత్సరాలకు ఒక మారు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని కార్యక్రమంలో పాత సభ్యత్వంతో పాటు కొత్తగా ఆసక్తి గల వ్యక్తులు అందరూ తమ రిజిస్ట్రేషన్ లను చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. పార్టీలో సభ్యత్వం పొందాల్సి ఉంటే రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని ఆసక్తి గల వ్యక్తులు తమ ఫోన్ నెంబర్ నుండి మిస్డ్ కాల్ ఇస్తే రిజిస్ట్రేషన్ అవుతుందని క్రియాశీలక సభ్యత్వం పొందాలంటే కనీసం 200 మంది పైబడి సభ్యులను పార్టీలో చేర్చాల్సి ఉంటుందని దాంతోపాటు సంబంధిత శాఖ స్థానిక అగ్రనాయకత్వాల ఆమోదం పొందాలని తెలిపారు. ఇంటింటికి కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తీసుకు వెళ్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా పార్టీ పట్ల ఆసక్తిని పెంచి సభ్యులుగా చేరేందుకు ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలిపారు. సభ్యత్వ నమోదులో లక్ష్యాలు చేరాలని నాయకులను కోరారు కార్యక్రమంలో సభ్యత్వ ప్రముఖ తిరుపతిరావు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సిక్కోలుకు వరం ఓ బ్రాండ్

– కళింగ కోమటి జాతికి జాతీయ, రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చారు– నగర విస్తరణ, అభివృద్ధిలో వరం కృషి స్ఫూర్తిదాయం– ఆయన కుటుంబ సభ్యులు సేవలను కొనసాగించడం అభినందనీయం– గ్లోబల్ ప్రచారాలను నమ్మవద్దు.నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా– శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్– వరం జయంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు చిరువ్యాపారులకు 15తోపుడు బళ్లు పంపిణీ– అన్నాక్యాంటీన్‌కు రూ. మూడు లక్షలు విరాళం

శ్రీకాకుళం, సెప్టెంబర్ 04, మేజర్‌న్యూస్:



సిక్కోలు రాజకీయాల్లోనూ, వ్యాపార వర్గాల్లోనూ, కళింగ కోమటి సామాజిక వర్గంలోనూ, పేదల ప్రజల మనసుల్లోనూ అంధవరపు వరహానర్సింహం (వరం) ఓ బ్రాండ్ ఇమేజ్‌ను సృష్టించుకున్నారని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. వరం జయంతిని పురస్కరించుకొని నగరంలోని అంధవరపు వరహానర్సింహం హైస్కూల్‌లో, ఏడురోడ్ల కూడలిలోని ఆయన విగ్రహాలకు పూలమాల వేసి శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ బుధవారం నివాళు లర్పించారు. అనంతరం ఏడురోడ్ల జంక్షన్‌లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ మనం చేసిన సేవలే చరిత్రలో చిరకాలం నిలిచిపోతాయనడానికి వరం జీవితమే నిదర్శనమని అన్నారు. ఆయన తన మంచితనం, నడవడిక, ప్రవర్తనతో కళింగ కోమటి జాతికి జాతీయ, రాష్ట్రస్థాయిలో కీర్తిని, ఖ్యాతిని తెచ్చిపెట్టారని కొనియాడారు. భవిష్యత్ తరాల అవసరాలను ముందే గుర్తించిన మహోన్నత వ్యక్తిత్వం వరం సొంతమని తెలిపారు. నగర విస్తరణ, అభివృద్ధిలో వరం చూపిన కృషి తమకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని చెప్పారు. అధికార పార్టీలో ఉన్నా, ప్రతిపక్ష పార్టీలో ఉన్నా వరంనకు అంతే అభిమానులు ఉండేవారని చెప్పారు. అటువంటి గొప్ప వ్యక్తి ఆశయాలను, ఆలోచనలకు ముందుకు తీసుకెళ్లే దిశగా ఆయన కుటుంబ సభ్యులు కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఆ కుటుంబానికి తాను, కింజరాపు కుటుంబం అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. గ్లోబల్ ప్రచారాలను నమ్మవద్దన్నారు. ఇటీవల ఓ వ్యక్తి పుట్టినరోజు వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపినప్పుడు తాను తప్పు చేసినట్టు కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఇది తగదన్నారు. ఎన్నికల సమయంలో వారి ఓట్ల కోసం వారి ఇళ్ల వద్దకు వెళ్లానని, వారు తప్పు చేస్తే చెప్పాలి తప్ప ఇటువంటి చౌకబారు ప్రచారాలు తన వద్ద చెల్లదని చెప్పారు. అనంతరం వరం కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మానస పుత్రిక అన్నాక్యాంటీన్‌కు రూ. మూడు లక్షల చెక్కును ఎమ్మెల్యే శంకర్‌కు అందజేశారు. అదేవిధంగా నిరుపేదల జీవనోపాధి కోసం 15 తోపుడు బండ్లను వారికి అందించారు. కళింగ కోమటి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోయిన గోవిందరాజులు మాట్లాడుతూ వరం నిజాయితీగా రాజకీయాలు చేయడం వల్లే ఆయనను ప్రజలు ఇప్పటికీ స్మరించుకుంటున్నారని తెలిపారు. వారి కుటుంబం కూడా అదే స్థాయిలో సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయమని చెప్పారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పైడిశెట్టి జయంతి మాట్లాడుతూ సాయం కావల్సిన సాటి వారికి తోచిన సాయం చేయాలని నాన్న చెప్పిన మాటలకు కట్టుబడి తమ కుటుంబ సభ్యులమంతా ఒకే మాటపై నిలబడి వరం చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోరాడ హరగోపాల్, జామి భీమశంకర్, పీఎం జె బాబు, పాండ్రంకి శంకర్, పీవీ రమణ, కొర్ను ప్రతాప్, అంబటి లక్ష్మీరాజ్యం, అరవల రవీంద్ర, మాదారపు వెంకటేష్, మెండ దాసునాయుడు, నాగేంద్రయాదవ్, కెల్ల కొండలరావు, సిరిపు రపు హరి, అర్జున్, జనసేన నాయకులు కోరాడ సర్వేశ్వరరావు, బిజెపీ నాయకులు పైడి వేణుగోపాలం, పైడి రాజారావు, వరం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నిర్ణీత లక్ష్యంతో చదువు కొనసాగించాలి

– ఎంఈఓ పి. దాలినాయుడు– ఘనంగా జ్ఞానజ్యోతి డిగ్రీ కళాశాల ప్రెస్సర్స్ డే వేడుకలు.

నరసన్నపేట, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:



నరసన్నపేట పట్టణంలోని జ్ఞాన జ్యోతి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రెస్సర్స్ డే వేడుకలుబుధవారం స్థానిక ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి పి. దాలి నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయ సాధనకు నిర్ణీత లక్ష్యాలతో ముందుకు సాగాలని, ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశించుకుని గురువులు, పెద్దలు, తల్లిదండ్రులు బోధించిన వాటిని విని జ్ఞానముతో పాటు సామాజిక పరిజ్ఞానం సంపాదించాలని ఉన్నతమైన వ్యక్తులుగా ఎదిగేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ ఆర్ ఐ ఓ ఎస్ రుక్మాంగద రావు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి జ్ఞాన జ్యోతి విద్యాసంస్థలు నిరంతరము కృషి చేస్తా, ఈ విద్యాసంస్థలో చదువుకున్న చాలామంది ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారని, ప్రస్తుతం డిగ్రీ విద్యను కొనసాగిస్తున్న మీరందరూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ప్రణాళిక బద్ధంగా చదవడంతోనే లక్ష్యసాధనకు చేరువవుతారని అన్నారు . యాజమాన్య కమిటీ ప్రతినిధులు ఎన్. వి రమణయ్య మాట్లాడుతూ నరసన్నపేటలో మొట్టమొదటిసారిగా సాంకేతిపరమైన విద్యా విధానంతో పాటు పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులు తమ ఉన్నతకి ఉత్తమమైన కార్యాచరణతో దీనిని ఉపయోగించుకోవాలని తల్లిదండ్రుల ఆశయాలకు, కోరికలకు ప్రతీకలుగా నిలవాలని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమానికి హాజరైన మండల విద్యాశాఖ అధికారి దాలినాయుడు, కళాశాల యాజమాన్య ప్రతినిధులు పి. రుక్మంగాదరావు, ఎన్.వి.రమణయ్యలను ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ, ఏవోలు అప్పారావు, సత్యనారాయణ, జ్ఞాన జ్యోతి స్కూల్ ప్రిన్సిపాల్ అసిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు. గత ఏడాది యూనివర్సిటీ నిర్వహించిన పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరము విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సభా ప్రాంగణాన్ని ఉర్రూతలూగించారు.

## దొంగతనాలపై ప్రత్యేక నిఘా పెడతాం



టెక్కలి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:

మండలంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక నిఘా పెడతామని టౌన్ సీఐ అంబటి విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం పోలీస్ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఈ మధ్య దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి పెడతానని అన్నారు. అలాగే బహిరంగంగా మద్యం తాగడం, అనుమతి లేని బెల్టు షాపులు, కళాశాలలో, బస్టాండ్ లో ఈవిటేజింగ్, వివిధ జంక్షన్ లో వద్ద ట్రాఫిక్, మాదకద్రవ్యాలు వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెడతానని అన్నారు. మైనర్ చిన్నపిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని, మైనర్లు వాహనాలతో రోడ్లపైకి వస్తే ఆ వాహనాలను సీజ్ చేస్తామని అన్నారు. అలాగే, రాబోయే వినాయక చవితి ఉత్సవాలకు విగ్రహాల ఏర్పాటుకు పోలీస్ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. వినాయక చవితి ఉత్సవాలు ఎదుటి వారికి ఇబ్బందులు కలగకుండా నిర్వహించుకోవాలని అన్నారు. పెద్ద శబ్దాలతో లౌడ్ స్పీకర్లు ను వినియోగించకూడదన్నారు. వినాయక ఉత్సవ కమిటీ వారు ముందుగానే పోలీస్ అనుమతి తీసుకోవాలని, గణేష్ ఉత్సవ సింగిల్ విండో సిస్టం ఆన్లైన్ రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. మండపాలు వద్ద అగ్ని ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి రోజు మండపం వద్ద తప్పనిసరిగా రాత్రి సమయంలో కమిటీ మెంబర్లు ఉండాలని సూచించారు. హుండీ రాత్రిపూట మండపాలలో ఉండకూడదని తెలిపారు.

ఊరేగింపు సమయాలలో ట్రాఫిక్‌కి అంతరాయం కలగకూడదని, బాణసంచాలు కాల్చకూడదని, రాత్రి 11:00 కల్లా వినాయక విగ్రహ నిమజ్జనం పూర్తి చేసుకోవాలని అన్నారు. విగ్రహం వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

## సచివాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఎమ్మెల్యే రవికుమార్

### -బట్టబయలైన సైలాడ సచివాలయ ఉద్యోగుల డొల్లతనం

ఆమదాలవలస రూరల్, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:



ఆమదాలవలస మండలం సైలాడ గ్రామ సచివాలయంలో స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సచివాలయ ఉద్యోగుల హాజరు పట్టిక పరిశీలించగా వారి లీలలు వెలుగులోకి వచ్చాయి. ఉదయం 10 గంటల సమయానికి సచివాలయానికి కేవలం ఇద్దరు ఉద్యోగులు మాత్రమే విధులకు హాజరయ్యారు. మిగిలిన ఉద్యోగులు ఎక్కడని ప్రశ్నించగా వాళ్ల నుండి సరైన సమాధానం దొరకలేదు. దీనితో హాజరు రిజిస్టర్ ని పరిశీలించగా సక్రమంగా విధులకు రాకుండా గైర్హాజరవుతూ ఉద్యోగుల హాజరు రిజిస్టర్లో దొంగ సంతకాలు పెడుతూ సక్రమంగా విధులు నిర్వహించకుండా ఎవరికి నచ్చిన విధంగా వారు ఉంటున్నారని డొల్లతనం బయటపడింది. ఉన్నత అధికారులకు ఎటువంటి ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా సెలవులు పెట్టేస్తూ సమయపాలన పాటించకుండా విధులు నిర్వహిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సక్రమంగా విధులు నిర్వహించని కొందరు సచివాలయ ఉద్యోగులపై కలెక్టర్ కు, సంబంధిత అధికారులకు కంప్లైంట్ చేయడం జరిగింది. ప్రజలకి సరైన సేవలు అందకపోతే ఉద్యోగులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు.

## ఈనెల 9న మెగా జాబ్ మేళా

పార్వతీపురం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:

ఈనెల తొమ్మిదో తేదీన పార్వతీపురం ఐటిడిఏ కార్యాలయం గిరిమిత్ర సమావేశం మందిరంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 10 పాసైన నిరుద్యోగ యువత ఆసక్తిగలవారు నేరుగా జాబ్ మేళాకు హాజరై ఇంటర్వ్యూను పొందాలని తెలిపారు. జాబ్ మేళాలో కేఎల్ గ్రూప్ amazon గ్రూపులు ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు ఎంపికైన అభ్యర్థులు చెన్నై కేంద్రంగా పనిచేయాల్సి ఉంటుందని 16 నుండి 18 వేల రూపాయలు జీతం గా పొందుతారని ఆ ప్రకటనలు పేర్కొన్నారు. మరిన్ని వివరాలు కోసం 9494777553 నెంబర్కు సంప్రదించాలని తెలిపారు.

## పార్కింగ్‌కి అడ్డానా! .. ఎంపీడీఓ కార్యాలయమా..?

### పోలీసులుకు ఫిర్యాదు చేస్తాం: ఎంపిడిఓ రవికుమార్

బొబ్బిలి రూరల్, సెప్టెంబర్ 04, మేజర్‌న్యూస్:



పార్కింగ్ ప్లేస్‌గా మారింది. ఉద్యోగాల కు వెళ్లేవారు, ఇతర పనులు మీద వెళ్లేవారు ఇక్కడ పార్కిం గ్ చేసి 2,3 రోజులు పాటు విడిచిపెట్టి వెళ్ళిపోతు న్నారు. టూవీలర్లతో పాటు ఆటోలు, టాటా మ్యాజిక్ లు, కూడా భారీ స్థాయిలో పార్కింగ్ చేయడంతో, డ్యూటీలకు వచ్చే ఉద్యోగులు, అధికారులు వాహనాలు పార్కు చేయడానికి స్థలము లేక చాలా ఇబ్బంది పడుతు న్నారు. ఇప్పటికే చాలాసార్లు ఎంపిడిఓ అధికారులు హెచ్చరించినప్పటికీ వాహనా లు పెట్టే వారిలో మార్పు రాలేదు. దీనిపై పోలీసు వారు తగిన చర్యలు తీసుకోవా లని ఉద్యోగులందరూ కోరుచున్నారు. అలాగే పని పాట లేని వారు, కాలక్షేపం కోసం అక్కడ కాలయాపన చేయడంతో పాటు మందు బాబులకు అది ఒక ప్రధాన అడ్డగా తయారైంది. పగటిపూట కూడా చాలామంది ఆ పరిసర ప్రాంతాల్లో ముందు తాగుతూ, మహిళలకు ఇబ్బంది పెట్టే పరిస్థితులు చాలాసార్లు ఏర్పడింది. తక్షణం ఆ పరిసర ప్రాంతాలపై పోలీసు వారు నిఘా పెట్టి, ఉద్యోగులకు, మహిళలకు రక్షణ కల్పించాలని అక్కడ పనిచేసే వారందరూ విజ్ఞప్తి చేస్తున్నారు.

## 'వరద బాధితులకు బైపల్లి పరమేశ్వరరావు బారీ విరాళం'

టెక్కలి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:

రెండు తెలుగు రాష్ట్రాలు బారి వరదలకు అతలా కుతలం అవుతున్న తరుణంలో జై భారత్ నేషనల్ పార్టీ ఇన్చార్జి బైపల్లి పరమేశ్వరరావు ఓ సామాన్యుడిగా తను వంతు సహాయంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నిధికి లక్ష రూపాయలు, తెలంగాణ ముఖ్యమంత్రి నిధికి 50 వెలు రూపాయల బారి విరాళం బుధవారం అందజేశారు. అతి త్వరగా ఈ విపత్తు నుండి ప్రజలు కోలుకుని దేవుడి ఆశీసులతో చల్లగా ఉండాలి అన్నారు. కాగా ఇటీవలె కేరళ వయనాడ్ బాధిలకు లక్ష రూపాయలు, హుదుడ్ తితిలి తుఫాన్ తుఫాన్ మరెన్నో విపత్తులకు ఆయా కష్ట సమయాల్లో ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి నిధులకు బారి విరాళాలు ఇవ్వడం గమనార్హం. ప్లానింగ్ మేనేజర్ గా ఉద్యోగం చేస్తూ తనకి ఇష్టమైన యుపిఎస్సి పరీక్షకి చదువుతూన్న పరమేశ్వరరావు తనకి వీలున్నంత వరకు సమాజంలో సాటి మనిషి బాగు కోసం తన వంతు ఓ సామాన్యుడిగా ముందు ఉంటానని పేర్కొన్నా రు. దేవుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ బాగుండాలని పరమేశ్వరరావు తెలిపారు.

## సీతంపేట ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన పీవో

### ఏటీడబ్ల్యువో, డిప్యూటీ వార్డెన్ లకు మెమోలు

సీతంపేట, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:



పీవో వివి రమణ బుధవారం తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా పాఠశాల మొత్తాన్ని పరిశీలించారు. ఈ సంధర్భంగా పాఠశాలలో పలు లోపాలను గుర్తించారు. తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలిం చారు. భోజనం రుచికరంగా ఉండాలని ఆదేశించారు. భోజనశాల శుభ్రంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు వండిన భోజనంలో నాణ్యత లోపించడం, పప్పు, పెరుగు పలుచగా ఉండడం, విద్యార్థులకు సరిపడా భోజనం వండకపోవడం వంటివి గమనించి సీతంపేట ఏటీడబ్ల్యువో మంగవేణి, డిప్యూటీ వార్డెన్ రామ్మోహన్ రావులకు మెమోలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చిన్నబాబు, హెచ్ఎం, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు పోలీసుఅనుమతి తీసుకోవాలి

రామభద్రపురం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:



వినాయక ఉత్సవాలలో బాగు పోలీసులు అనుమతి తీసుకోవాలని బొబ్బిలి రూరల్ సీఐ కే నారాయణరావు తెలి బూచే వలస ముచ్చర్ల వలస గ్రామాల్లో చట్ట నియమాలు పై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి చట్ట పరిధిలో నడుచుకోవాలని అన్నారు ప్రభుత్వం మహిళలకు భద్రత కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని మహిళపై అనుసత వ్యాఖ్యలు వికృతి చేష్టలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు అలాగే మార్గద్రవ్యాలపై వినియోగం తరలింపుపై ప్రత్యేక నిఘాఉంచుతామని తెలిపారు ఇటీవల గంజాయి రవాణా ఎక్కువగా జరుగుతుందని తమ దృష్టికి వచ్చిందని యువతి ఇటువంటి కేసుల్లో దూర్చితే జీవితం పాడవుతుందని తెలిపారు ఇటీవల సైబర్ నేరాలు అనేక మోసం చేస్తూ అమాయక ప్రజలను దోపిడీ చేస్తున్నారని ఎవరు అటువంటి ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు ముఖ్యంగా ఫేక్ కాల్స్ ఓటిపులు అప్రమత్త వ్యక్తులు కు చెప్పకూడదని తెలిపారు ఈ సమావేశంలో ఎస్సై వెలమల ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఐటిడిఏ పీఓ ఆర్థికసాయం

సీతంపేట, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:



కొండూరు గ్రామానికి చెందిన సవర నిఖిల్ అనే బాలుడికి వైద్య ఖర్చుల నిమిత్తం ఐటిడిఎ పీవో వి.వి.రమణ 13,000/- ల ఆర్థికసాయాన్ని బుధవారం బాలుడి తల్లిదండ్రులకు అందజేశారు. ఆ బాలుడు కాళ్లు వంకర వ్యాధితో బాధపడు తున్నాడు. వ్యాధి చికిత్స నిమిత్తం 13,000/- ఆర్థికసాయాన్ని పీవో అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సెక్షన్ అసిస్టెంట్ మనోజ్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఎ తురాయిపువలస నర్సరీని పరిశీలించిన పీవో

సీతంపేట, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:



సీతంపేట తురా బుధవారం పరిశీలించారు. ఎకో టూరిజం ఏర్పాటు నిమిత్తం నర్సరీని పరిశీలిం చారు. ఈ సంధర్భంగా నర్సరీలో ఉండే మొక్కలను పరిశీలించారు. ఎకో టూరిజం ఏర్పాటు సాధ్య సాధ్యాలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చిన్నబాబు, పీహెచ్ వో ఎస్.వి.గణేష్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.